మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 131 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 8 మే 2025 | వెల : 2-00

OPERATION SINDOOR


# సిందూరమే.. సంహారమై



- 25 నిమిషాల్లోనే ఉగ్రమూకల ఖేల్ ఖతం
- 25 నిమిషాల్లోనే 9 పాక్ ఉగ్ర స్థావరాల విధ్వంసం
- భారత ఆర్మీ ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- 24 మిస్సైల్స్, ఉపగ్రహ గైడెడ్ గ్లైడ్ బాంబులతో తడాఖా

## భారత్ మెరుపుదాడిలో 80 మంది ఉగ్రవాదుల హతం..?

పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్?- 25 నిమిషాల్లో 24 క్షిపణులతో దాడులు చేసి ఉగ్రవాద మూకల ఆటకట్టించింది. చెప్పినట్టే చేసి టెర్రరిస్టులకే టెర్రర్ అంటే ఏంటో చూపించింది. బుధవారం తెల్లవారుజామున 1:05 గంటల నుంచి 1:30 గంటల వరకు 25 నిమిషాల పాటు ఆపరేషన్ జరగ్గా, 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడానికి 24 క్షిపణులను భారత్ ప్రయోగించింది. భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సంయుక్తంగా, పరస్పర సమన్వయంతో నిర్వహించాయి.




### మసూద్ అజర్ ఫ్యామిలీ ఖతం 2

2

### ఎవరీ కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్





### అక్కడ జరిగిందేమిటి? మీరు చేస్తున్నదేమిటి?

- ఆపరేషన్ సిందూర్‌పై తప్పుడు కథనాలు రాస్తారా?
- చైనా మీడియాపై భారత్ ఆగ్రహం
- మీరు వార్తలు ప్రచురించేటప్పుడు వాస్తవాలు పరిశీలించుకోండి
- ఒకసారి క్రాస్ చెక్ చేసుకోండి
- పాత ఫోటోలతో మభ్యపెట్టి వార్తలను ప్రచురిస్తారా?
- చైనాలోని భారత్ ఎంబాసీ ధ్వజం

# పనిచేసే వారిని ప్రోత్సహిస్తా



- సత్యవేడులో టీడీపీ కార్యకర్తలతో మంత్రి లోకేశ్ సమన్వయ భేటీ
- సీఎం చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని శ్రేణులకు ఉద్బోధ
- దేశ శత్రువులపై ప్రధాని మోదీ చర్యలకు పూర్తి మద్దతు ప్రకటన
- 10 నెలల్లోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు
- కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత, ఐక్యతకు పిలుపు

స్వర్ణసాగరం సత్యవేడు

రాష్ట్ర భవిష్యత్తు, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం 75 ఏళ్ల వయసు లోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన కు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా సత్య వేడులోని స్థానిక సంత ప్రాంగణంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**మోదీ వెంటే మనమంతా!**

ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, దేశ శత్రువులపై పోరాటంలో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి తెలుగు దేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. "పహల్గామ్ లో ఉగ్రవాదులు అమాయకులను పొట్టనపెట్టుకున్నారు. మోదీ గారు తీసుకునే ఏ నిర్ణయానికైనా మేం అండగా ఉంటాం. వంద పాకిస్థాన్‌లు వచ్చినా మన దగ్గర - మిగతా3లో

### మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటాం



- చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు మోదీ పోరాటం ఆగదు
- పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

# కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

- 26 మంది మావోయిస్టులు మృతి
- అల్లూరి జిల్లాలో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టులు మృతి
- రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం

స్వర్ణసాగరం చర్ల

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ మేరకు అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు - మిగతా3లో







### అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టాం

- ఉగ్రదాడిలో టూరిస్టులను అత్యంత కిరాతకంగా చంపిన వారికి గట్టి సమాధానమిచ్చాం
- సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత జాగరూకతతో ఈ దాడులు నిర్వహించాం
- మన సైనికులు అద్భుత పరాక్రమం ప్రదర్శించారు
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# 2027లో పాదయాత్ర చేస్తా - వైఎస్ జగన్

- జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి
- రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు
- రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై, వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు పరిశీలకులు పనిచేస్తారు
- నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడగలగాలి
- తప్పకుండా మనం అధికారంలోకి వస్తాం.. అందులో ఎలాంటి సందేహం లేదు



స్వర్ణసాగరం తాడేపల్లి

ఏపీలో వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ప్రాంతీయ సమన్వయకర్తలు, లోక్‌సభ నియోజకవర్గాల పర్యవేక్షకులతో సమావేశమై వారికి కీలక సూచనలు చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దానిని అందిపుచ్చుకుని పార్టీని గెలిపించాలన్నారు. ప్రతి ప్రాంతీయ సమన్వయకర్త తన పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించే బాధ్యత తీసుకోవాలన్నారు.'మీ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంతమంది పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించుకుని వస్తారనేదే మీకు నా పరీక్ష. ఆ మేరకు సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది' అన్నారు జగన్. - మిగతా3లో

### సైనిక బలగాలకు కాంగ్రెస్ పూర్తి మద్దతు

- సైనిక బలగాలకు తాము అండగా ఉంటా
- ఈ మేరకు సీడబ్ల్యూసీలో నిర్ణయం
- భారత సాయుధ దళాలను చూసి తాము గర్విస్తున్నాం
- దేశ రక్షణ, ఐక్యత, స్వేచ్ఛను కాపాడటానికి తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నాం



# సిందూరమే..సంహారమై



పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్?– 25 నిమిషాల్లో 24 క్షిపణులతో దాడులు చేసి ఉగ్రవాద మూకల ఆటకట్టించింది. చెప్పినట్టే చేసి టెర్రరిస్టులకే టెర్రర్ అంటే ఏంటో చూపించింది. బుధవారం తెల్లవారుజామున 1:05 గంటల నుంచి 1:30 గంటల వరకు 25 నిమిషాల పాటు ఆపరేషన్ జరగ్గా, 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడానికి 24 క్షిపణులను భారత్ ప్రయోగించింది. భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సంయుక్తంగా, పరస్పర సమన్వయంతో నిర్వహించాయి.

**నిఘా డ్రోన్‌ల పర్యవేక్షణలో దాడి**

ఉగ్ర స్థావరాలపై ఎటాక్ కోసం భూమి నుంచి, గాలి నుంచి ప్రయోగించే క్షిపణులతో పాటు లేజర్ నిర్దేశిత క్షిపణులు, ఉపగ్రహ గైడెడ్ గ్లైడ్ బాంబులను భారత్ ఉపయోగించింది. నిఘా డ్రోన్‌ల రియల్ టైమ్ పర్యవేక్షణలో అతి తక్కువ ప్రాణనష్టంతో ఉగ్రవాద స్థావరాలను కచ్చితత్వంతో భారత్ ధ్వంసం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'లో పదుల సంఖ్యలో పాక్ ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ మరణాల వివరాలను తగ్గించి చూపేందుకు పాకిస్తాన్ యత్నిస్తున్నట్లు సమాచారం.

**దాడికి ముందు పెద్ద కసరత్తు!**

ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి ముందు భారత త్రివిధ దళాలు పెద్ద కసరత్తే చేశాయి. తొలుత పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లోని ప్రధాన ఉగ్రవాద స్థావరాల లొకేషన్లను అత్యంత కచ్చితత్వంతో గుర్తించాయి. ఇందుకోసం భారత నిఘా వర్గాలు అందించిన సమాచారాన్ని వాడుకున్నాయి. పాక్, పీఓకేలోని ముజఫరాబాద్, కోట్లి, బహవల్‌పూర్, రావల్ కోట్, చాక్స్వరి, భీంబేర్, నీలం వ్యాలీ, జీలం, చాక్వల్‌లలో ఉన్న నిర్దిష్ట ఉగ్రవాద స్థావరాలను టార్గెట్‌లుగా భారత్ ఎంచుకుంది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు లష్కరే తైబా, జైషే మహ్మద్ గతంలో భారత్‌లో ఎన్నో ఉగ్రదాడులకు పాల్పడ్డాయి. ఈ రెండు ఉగ్ర సంస్థలకు నిలయాలుగా, స్థావరాలుగా మారిన 9 నిర్దిష్ట ప్రాంతాలనే తమ లక్ష్యంగా భారత త్రివిధ దళాలు ఎంచుకున్నాయి. వీటిలో నాలుగు ఉగ్ర స్థావరాలు పాకిస్తాన్‌లో ఉండగా, మిగతా ఐదు ఉగ్ర స్థావరాలు పీఓకేలో ఉన్నాయి.

**బహవల్‌పూర్, ముజఫరాబాద్, భీంబేర్‌లో!**

బహవల్‌పూర్ అనేది జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థకు అడ్డాగా మారింది. ఉగ్రవాదులను జమ్మూకశ్మీరులోకి చొరబాటుకు పంపేందుకు ముజఫరాబాద్, భీంబేర్‌లను పాక్ ఉగ్రవాద సంస్థలు ఎంట్రీ పాయింట్లుగా వాడుకుంటున్నాయి. దీనిపై భారత భద్రతా సంస్థలకు పక్కా సమాచారం అందింది. అందుకే వాటిని ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా టార్గెట్ చేశారు. మొత్తం మీద 9 ఉగ్రవాద స్థావరాల్లోని డ్రోన్లతో భారత్‌పై నిఘా పెట్టే కమాండ్ కంట్రోల్ సెంటర్లు, ట్రైనింగ్ క్యాంపులు, ఆయుధ డిపోలు, ఇతరత్రా మౌలిక సదుపాయాలను భారత సేనలు విజయవంతంగా ధ్వంసం చేశాయి. ఇవన్నీ రాత్రికి రాత్రి పాక్ ఆక్రమిత కశ్మీరులో ఏర్పాటు కాలేదు. గత 30 ఏళ్లుగా పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం నుంచి అందుతున్న ఆర్థికసాయంతోనే ఉగ్రవాదులు ఈ మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేసుకున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు.

## అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టాం




**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ తో పహల్గాం ఉగ్రదాడిలో టూరిస్టులను అత్యంత కిరాతకంగా చంపిన వారికి గట్టి సమాధానమిచ్చామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మన అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టామని, సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత జాగరూకతతో ఈ దాడులు నిర్వహించామని చెప్పారు. మన సైనికులు అద్భుత పరాక్రమం ప్రదర్శించారని కొనియాడారు. 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ చేపట్టిన 50 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను రాజ్‌నాథ్ సింగ్ బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేసుకుని సాయుధ బలగాలు విజయవంతంగా ఈ ఆపరేషన్ నిర్వహించారని అభినందించారు. పహల్గాంలో ఉగ్రవాదులు 25 మంది టూరిస్టులు, ఒక కశ్మీర్ పోనీ రైడ్ ఆపరేటర్‌ను అత్యంత పాశవికంగా హత్య చేశారని, ఇందుకు ప్రతిగా ఉగ్రవాదులపై దాడి చేసే హక్కును భారత్ సమర్థవంతంగా ఉపయోగించుకుందని రాజ్‌నాథ్ చెప్పారు. భారత సాయుధ బలగాలు చరిత్రను తిరగరాశాయని అన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. రామాయణంలో రావణాసురుడు సీతమ్మ వారిని నిర్బంధించిన అశోకవనాన్ని హనుమంతుడు నాశనం చేశాడని, అదే స్ఫూర్తితో భారత్ ప్రతిదాడి జరిపిందని ఉదహరించారు. "మన అమాయక పౌరులను ఎవరైతే చంపారో వారిని మాత్రమే మనం చంపాం" అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మన బలగాలు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిక్షణా శిబిరాలను ధ్వంసం చేశాయి. గట్టి బదులిచ్చాయి. కచ్చితమైన ప్రణాళికతో ఇదంతా చేశాం. ఉగ్రవాదుల నైతికస్థైరాన్ని దెబ్బతీశాం. ఈ దాడులను ఉగ్రవాద శిబిరాలు, మౌలిక వసులకే పరిమితం చేశాం. మన సాయుధ బలగాల ధైర్యసాహసాలకు సెల్యూట్ చేస్తున్నాను" అని రాజ్‌నాథ్ అన్నారు.

# ఎవరీ కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయం వంతంగా ముగిబీసింది. పాకిస్తాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో మంగళవారం అర్ధ రాత్రి భారత భద్రతా దళాలు ఆర్మీ,నేవీలు సంయుక్తంగా ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టాయి. ఆపరేషన్‌లో భాగంగా లక్షిత దాడుల్ని అరగంటలోపు నేలమట్టం చేసింది. 9స్థావరాల్లో ఉన్న 80 మందికి పైగా ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేశాయి. అనంతరం ఆపరేషన్ సిందూర్‌పై మీడియా సమావేశం జరిగింది. ఈ ఆపరేషన్‌కు సారధ్యం వహించిన భారత సశస్త్ర దళాల్లో ఇద్దరు సీనియర్ మహిళా అధికారులు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కర్నల్ సోఫియా ఖురేషీ,విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రిలు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు నాయకత్వం వహించిన సశస్త్ర దళాలకు నాయకత్వం వహించిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కర్నల్ సోఫియా ఖురేషీలు ఉగ్రమూకల్ని ఎలా మట్టుబెట్టామన్నది వెల్లడించారు. దాడి దృశ్యాలకు సంబంధించిన వీడియోల్ని బహిర్గతం చేశారు. దీంతో ప్రపంచ మొత్తం ఈ ఇద్దరి మహిళా అధికారులు గురించి చర్చ మొదలైంది.

**కల్నల్ సోఫియా ఖురేషీ**

ఇండియన్ ఆర్మీలోని త్రివిధ దళాలలైన ఆర్మీలోని సిగ్నల్‌కోర్‌కి చెందిన కల్నల్ సోఫియా ఖురేషీ. అనేక సాహసోపేతమైన విజయాలతో సైనిక చరిత్రలో తన స్థానాన్ని సుస్థిర పరుచున్నారు. ఆర్మీ కల్నల్ హోదాలో ఆపరేషన్ సిందూర్‌కు ముందుండి నాయకత్వం వహించారు.

**ఫోర్స్ 18కు నాయకత్వం**

2016 మార్చిలో అప్పటి లెఫ్టినెంట్ కర్నల్ ఖురేషీ భారత్ ఆతిథ్యమిచ్చిన ఫోర్స్ 18 అనే బహుళజాతీయ సైనిక విన్యాసంలో భారత సైన్యం తరఫున ఒక దళానికి నాయకత్వం వహించిన తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ విన్యాసం మార్చి 2 నుండి 8 వరకు పుణేలో జరిగింది. ఇందులో ఆసియన్ దేశాలతో పాటు జపాన్, చైనా, రష్యా, యుఎస్, దక్షిణ కొరియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి 18 దేశాలు పాల్గొన్నాయి. ఈ విన్యాసంలో పాల్గొన్న దళాల్లో, లెఫ్టినెంట్ కర్నల్ ఖురేషీ మాత్రమే మహిళా కమాండర్‌గా ఉండడం ఆమె నాయకత్వ నైపుణ్యానికి నిదర్శనం.




**పీస్ కీపింగ్ ఆపరేషన్స్‌లోనూ**

ఆమె నేతృత్వంలోని 40–సభ్యుల భారత దళం శాంతి భద్రతలను కాపాడేందుకు, సంఘర్షణ లేదా సంఘర్షణానంతర ప్రాంతాలకు సైనిక సిబ్బందిని మోహరించి ఉద్రిక్తత పరిస్థితులను తగ్గించే విభాగమే ఈ పీస్ కీపింగ్ ఆపరేషన్స్ ఈ పీకేవో ఆపరేషన్స్‌లో కీలక పాత్ర పోషించారు. హ్యూమానిటేరియన్ మైన్ యాక్షన్ వంటి కీలక శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంది. దేశవ్యాప్తంగా అనుభవజ్ఞులైన పీస్ కీపింగ్ శిక్షణాదారులలోంచి ఆమెను ఎంపిక చేశారు.

**యుఎన్ శాంతి పరిరక్షణలో విశిష్ట అనుభవం**

2006లో, యుఎన్ శాంతి పరిరక్షణ మిషన్ (కాంగో) లో మిలిటరీ అబ్జర్వర్‌గా పనిచేశారు. 2010 నుంచి ఆమె పీకేవోలో కొనసాగుతూ వచ్చారు. అందులో ఆమె విశేష సేవలు అందిస్తున్నారు.

సైనిక సేవ ఆమెకు వారసత్వంగా ఆమె తాత సైన్యంలో సేవలందించగా, ఆమె భర్త కూడా మెకనైజ్డ్ ఇన్ఫెంట్రీకి చెందిన అధికారి. ఈ విధంగా ఆమె కుటుంబం సైనిక సేవలతో ముడిపడింది

**వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్**

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, భారత వైమానిక దళానికి చెందిన పైలట్. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు ఈమె నేతృత్వంలోనే జరిగాయి. వ్యోమికా సింగ్ విషయానికొస్తే.. వ్యోమిక అంటే ఆకాశపు కుమార్తె అని అర్థం. ఆ పేరులో ఆమె చిన్ననాటి కల ప్రతిబింబిస్తుంది. చిన్నప్పటి నుంచే ఆమెకు పైలట్ కావాలనే సంకల్పం ఉండేది. స్కూల్ రోజుల్లోనే ఆమె ఎన్‌సీసీలో చేరి, తరువాత ఇంజినీరింగ్ పూర్తి చేశారు. కుటుంబంలో మొదటిసారిగా సైన్యంలో చేరిన వ్యక్తిగా ఆమె పేరు గడించారు. 2019 డిసెంబర్ 18న, ఆమెకు శాశ్వత కమిషన్ లభించి, హెలికాప్టర్ పైలట్‌గా ఐఏఎఫ్‌లో ఆమె ప్రయాణం అధికారికంగా ప్రారంభమైంది.

**ఆపరేషన్ సిందూర్లో ఈ ఇద్దరే కీలకం!**


చల్లని గాలుల మధ్య నుండి మసక చీకట్ల వరకూ అన్నీ సాహసాలే

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఇప్పటివరకు 2,500కు పైగా ఫ్లయింగ్ గంటలు పూర్తి చేశారు. చేతక్, చీటాహ్ వంటి హెలికాప్టర్లను నడిపుతూ, జమ్మూ కాశ్మీర్ లోని ఎత్తయిన ప్రాంతాలు నుండి, ఈశాన్య భారతదేశంలోని గిరిజన ప్రాంతాల వరకూ సేవలందించారు. 2020లో అరుణాచల్ ప్రదేశ్‌లో, ప్రాణాపాయ పరిస్థితుల్లో సామా న్యులను రక్షించేందుకు ఆమె ఒక కీలకమైన రెస్క్యూ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. 2021లో ఆమె మౌంట్ మనిరంగ్ (21,650 అడుగుల ఎత్తు) పైకి ప్రయాణించిన త్రివిధ దళాల మహిళా ఎక్స్‌పెడిషన్‌లో పాల్గొన్నారు.

**ఆపరేషన్ సిందూర్ తర్వాత**

పహల్గాంలో 26 మంది సాధారణ పౌరుల హత్యకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో, దేశానికి సమాచారం ఇవ్వడమే కాక, భారత సైన్యం ఇప్పుడు ఎవరిచేత ప్రాతినిధ్యం వహించబడుతోంది అన్న దానిలో స్పష్టమైన మార్పును వింగ్ కమాండర్ సింగ్ చూపించారు

## అక్కడ జరిగిందేమిటి? మీరు చేస్తున్నదేమిటి?



**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడిలో అమాయకుల్ని ప్రాణాలు పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదుల వేరివేత లక్ష్యంగా భారత్ ' ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. పాక్ లో ఉన్న తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడి చేసిన భారత్.. 90 మంది వరకూ టెర్రర్ మూకలను మట్టుబెట్టింది. అయితే భారత్ విజయవంతంగా పూర్తి చేసిన ఆపరేషన్ సిందూర్ పై చైనా మీడియా విషం కక్కింది. చైనాలోని గ్లోబల్ టైమ్స్' అనే మీడియా సంస్థ ఆపరేషన్ సిందూర్ భారత్ విమానాలను పాక్ కూల్చిందంటూ తప్పుడు ప్రచారాన్ని మొదలుపెట్టింది. కొన్ని పాత ఫోటోలను జత చేసి వాటిని ప్రస్తుత ఆపరేషన్ సిందూర్ కు ఆపాదించింది. దీనిపై చైనాలోని భారత్ ఎంబాసీ కార్యాలయం తీవ్రంగా స్పందించింది. అక్కడ జరిగింది ఏమిటి.. మీరు చేస్తున్నదేమిటి అంటూ మండిపడింది ఒక విషయాన్ని వార్త రూపంలో ప్రచురించేటప్పుడు వాస్తవాలను తెలుసుకోవాలని, దానికి మూలాలను అన్వేషించి వార్తలు వేయాలని గ్లోబల్ టైమ్స్ కు చురకలంటించింది. అక్కడా ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ దాడులు చేసి విజయవంతంగా దాన్ని పూర్తి చేస్తే మీరు దాన్ని వక్రీకరించడం తగదంటూ హితవు పలికింది. కాగా, ఉగ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ బుధవారం అర్ధరాత్రి చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది పాకిస్థాన్‌కు భయం పుట్టిస్తోంది. ప్రధానంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని కూల్చివేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్'లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు చావు దెబ్బ తగిలినట్లు సమాచారం. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులు హతమయ్యారు.

## మసూద్ అజర్ ఫ్యామిలీ ఖతం



**ఢిల్లీ:** ఉగ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ బుధవారం అర్ధరాత్రి చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది పాకిస్థాన్‌కు భయం పుట్టిస్తోంది. ప్రధానంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని కూల్చివేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్'లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు చావు దెబ్బ తగిలినట్లు సమాచారం. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. బవహల్పూర్ లోని జైష్-ఎ-మహమ్మద్, మురిద్కే కేంద్రంగా ఉన్న లష్కర్-ఎ-తౌయిబా క్యాంపులపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ జరిపిన దాడుల్లో దాదాపు 90 మంది ఉగ్రవాదులు హతమైనట్లుగా సమాచారం. ముఖ్యంగా బవహల్పూర్‌లోని జైష్-ఎ-మహమ్మద్ శిబిరాలు, సుభాన్ అల్లా కాంప్లెక్స్‌పై జరిపిన ఎయిర్ స్ట్రైక్‌లో ఆ సంస్థ చీఫ్ మసూద్ అజార్ కుటుంబ సభ్యులు 10 మందితో పాటు అనుచరులు మరణించినట్లు తెలుస్తోంది. మసూద్ అజార్ అక్క, బావ, మేనల్లుడు, అతడి భార్య కూడా ఉన్నట్లు సమాచారం.

## పాక్ ప్రతిదాడి చేయెచ్చు, అప్రమత్తంగా ఉండాలి

## రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ధిల్లాన్

**న్యూఢిల్లీ:** పాక్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ లక్షిత దాడులు నేపథ్యంలో పాక్ ప్రతిదాడులు చేసే అవకాశాలను కొట్టివేయలేమని ఇండియన్ ఆర్మీ మాజీ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ థిల్లాన్ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. పహల్గాం దాడికి ప్రతిగానే సైన్యం "ఆపరేషన్ సింధూర్" నిర్వహించిందని, అయితే మనం అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం తప్పనిసరిగా ఉందని చెప్పారు. "హహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. కానీ, మనం చాలా అప్రమత్తంగా ఉండాలి. పాక్ ప్రతిదాడికి ప్రయత్నించొచ్చు. అయితే వారి దాడి భారత పౌరులకు ప్రమాదకరం కాకపోవచ్చు, అయితే వాళ్లు (పాక్) మాత్రం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది" అని థిల్లాన్ విశ్లేషించారు. పహల్గాం దాడికి బాధ్యులైన వారిపై మాత్రమే సైన్యం దాడులు జరిగాయని, పౌర, సైనిక స్థావరాలపై దాడులు చేయలేదని చెప్పారు. కేవలం టెర్రరిస్టు శిబిరాలను ధ్వంసం చేయడంపైనే సైన్యం దృష్టిపెట్టిందన్నారు.

**గతానికి ఇప్పటికీ తేడా ఉంది..**

గత సైనిక ఆపరేషన్లతో పోల్చుకుంటే ఈసారి సైనికి ఆపరేషన్ భిన్నమైనదని, ఈసారి సైన్యం నిర్దేశించిన దాడుల లక్ష్యాలు మరింత విస్తారంగా, లోతుగా ఉన్నాయని అన్నారు. త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో అత్యంత సమర్థవంతంగా, ప్రభావవంతంగా దాడులు నిర్వహించాయని ప్రశంసించారు.

## సైనిక బలగాలకు కాంగ్రెస్ పూర్తి మద్దతు



**దిల్లీ:** పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర శిబిరాలపై భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంలో తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. భారత్ చేపట్టిన దాడుల నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ బుధవారం అత్యవసరంగా సమావేశం అయ్యింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్న భారత సాయుధ దళాలను చూసి తాము గర్విస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడడానికి అన్ని స్థాయిల్లో ఐక్యంగా ఉండాలన్నారు. దేశ రక్షణ, ఐక్యత, స్వేచ్ఛను కాపాడటానికి తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. సాయుధ దళాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు.

**రేపు అఖిలపక్ష సమావేశం**

ఉగ్ర స్థావరాలపై దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గురువారం ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంట్ లైబ్రరీ బిల్డింగ్‌లో ఈ సమావేశం జరగనుంది. పహల్గాం దాడి అనంతరం ఏప్రిల్ 24న కూడా కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించింది.

# 2027లో పాదయాత్ర చేస్తా : వైఎస్ జగన్

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే అభ్యర్థితో పార్టీ నేతలకు ఏమైనా విభేదాలు ఉంటే వాటిని పరిష్కరించే బాధ్యత కూడా ప్రాంతీయ సమన్వయకర్తలదే అన్నారు . చంద్రబాబు నాయుడు 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని.. ఆ సమయంలో తాను పాదయాత్ర చేసి ప్రజలకు భరోసా ఇచ్చానని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని.. దీనిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని..అందుకే 2027లో మళ్లీ పాదయాత్ర చేస్తానన్నారు.గత 11 నెలల్లో చంద్రబాబు పాలన చూసిన తర్వాత పార్టీ కార్యకర్తలు కూడా తన నుంచి ఆయన తరహా రాజకీయాలను ఆశిస్తున్నారని జగన్ అన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పులను చూసి తనలో కూడా మార్పు వచ్చిందని చెప్పారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఉంటుందని, జగన్ 2.0 వేరే విధంగా ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బూత్ కమిటీల నియామకం పూర్తయ్యేసరికి పార్టీలో 18 లక్షల మంది క్రియాశీల సభ్యులు ఉంటారన్నారు.. వీరందరికీ ప్రత్యేకంగా ఐడీ కార్డులు ఇవ్వడంతోపాటు బీమా కూడా కల్పిస్తామన్నారు. అక్టోబరు తర్వాత పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామన్నారు. పార్టీ శ్రేణులందరూ కష్టపడి పనిచేయాలని, వారి బాధ్యత తనదేనని జగన్ భరోసా ఇచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని, గ్రామ కమిటీ, బూత్ కమిటీ, మహిళా కమిటీలలో ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేయాలని సూచించారు.పార్టీని బలోపేతం చేసేందుకు ముఖ్యమైన నేతలకు పార్లమెంటరీ నియోజకవర్గాల పరిశీలన బాధ్యతలు అప్పగించామన్నారు జగన్. పార్టీ నిర్మాణంలో చురుగ్గా ఉండేవారిని, నడిపించగల వారిని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉపయోగపడే వారిని గుర్తించి ఈ బాధ్యతలు ఇచ్చామన్నారు. జిల్లా స్థాయి నుండి బూత్ కమిటీల నిర్మాణం వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. కొత్త జిల్లా అధ్యక్షులను నియమించి, వారికి సహాయంగా రీజినల్ కోఆర్డినేటర్లను నియమించామన్నారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తనతో చెప్పే అవకాశం ఉందని.. గత 11 నెలలుగా పార్టీని బలోపేతం చేయడంపైనే దృష్టి పెట్టామన్నారు.

..రైతులకు ఉచితంగా విద్యుత్ అందించడానికి సెకీతో మనం రూ.2.49లకే విద్యుత్ కొనుగోలు చేశాం. కాని ఇవాళ వీళ్లు రూ.4.60లకు కొనుగోలు చేశారు. సెక్షన్ 108 ప్రకారం ఏపీఆర్సీపీమీద ఒత్తిడి తెచ్చి మరీ అమలు చేయించుకున్నారు. అవినీతి మన కంటికి కనిపిస్తోంది. మట్టి మాఫియా, ఇసుక మాఫియా, పేకాట క్లబ్బులు, బెల్టుషాపులు, ఎమ్మార్పీ ధర కన్నా లిక్కర్ ఎక్కువకు అమ్ముకుంటున్నారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేకు మట్టజెప్పనిదే ఏమీ కావడంలేదు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్నాయి. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారు. ఒక్కసారి ఓటు వేశాక, ఐదేళ్లపాటు ప్రజలు వేచి చూడాలి. అందుకే ఇప్పుడేమీ చేయలేక ప్రజలు అన్నింటినీ చూస్తున్నారు



..సమయం వచ్చినప్పుడు కచ్చితంగా ప్రజలు కచ్చితంగా తగిన తీర్పు ఇస్తారు. ఇప్పుడు కలియుగం పాలిటిక్స్ నడుస్తున్నాయి. కేసులకు భయపడితే రాజకీయాలు చేయలేం. చంద్రబాబు రాజకీయాలను ఒక దారుణమైన స్థాయికి తీసుకెళ్లారు. రాజకీయాల్లో ఇలాంటి పరిస్థితులు ఉండకూడదని మన ప్రభుత్వంలో చాలా కష్టపడ్డాం. మన పరిపాలనలో చాలామంది నాయకులను కట్టడి చేశాం.

తాడిపత్రిలో మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పుడు టీడీపీ స్వల్ప ఆధిక్యత వచ్చింది. వైఎస్సార్‌సీపీకి 16, టీడీపికి 18 వచ్చాయి. కాని అప్పటి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మన పార్టీ వైపునకు ఫలితాన్ని తిప్పుదామని యత్నించారు. ఆ రోజు మన పార్టీ ఎమ్మెల్యే అయిన పెద్దారెడ్డిని గృహనిర్బంధం చేశాం. ఇప్పుడు ఏడాది కాలంగా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అడుగుపెట్టనీయడంలేదు. కార్యకర్తల ఆస్తులను విధ్వంసం చేస్తున్నారు. ఇప్పుడు పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. చంద్రబాబు రెడ్‌బుక్ రాజ్యాంగం, కక్ష రాజకీయాలతో రాజకీయ వ్యవస్థ దారుణంగా తయారైంది" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

"ఈ ప్రభుత్వం చేసిన దుర్మార్గాలు చూసిన తర్వాత నాలో చాలా మార్పు వచ్చింది. కార్యకర్తలకు కచ్చితంగా ప్రాధాన్యత ఉంటుంది. పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరినీ గొప్ప స్థానంలో కూర్చోబెడతాను. ఈ సారి కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత. చంద్రబాబులా అబద్ధాలు చెప్పలేను. ప్రజలకు హామీలు ఇస్తే కచ్చితంగా నెరవేరుస్తాను. కార్యకర్తల్లో ఇప్పటికే మంచి చైతన్యం వచ్చింది. కేడర్ ధైర్యంగా నిలబడింది. రాష్ట్రవ్యాప్తంగా నేను ఎక్కడకు వెళ్లినా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివస్తున్నారు. రాష్ట్రంలో అరాచక పాలన పట్ల వివిధ రూపాల్లో వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు పరిపాలన పట్ల తీవ్రమైన ఆగ్రహం ఉంది. రాజకీయాలతో సంబంధం లేనివారినికూడా కక్షలకు గురిచేస్తున్నారు. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం. బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. ..బూత్ కమిటీలు పూర్తయ్యే సరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధరలేదు, కనీస మద్దతు ధర అందడంలేదు. వైఎస్సార్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జోక్యంచేసుకునేది. ప్రైవేటు కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం. రైతులను ఆదుకున్నాం. అలాగే ఆయిల్‌పాం రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ..ధాన్యానానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమంగా పృతకుండా ఇన్సూరెన్స్ ఇచ్చేవాళ్లం. ఇప్పుడు ఏమీ లేవు. క్రమం తప్పకుండా ఐదేళ్లపాటు మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లం" అని వైఎస్ జగన్ గుర్తు చేశారు.

# అమరావతిలో జోరుగా రియల్ వ్యాపారం

**విజయవాడ :** అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరై పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవం చేశారు మరో మూడేళ్లలో ప్రజా రాజధాని అందుబాటులోకి వస్తుందని ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబు పై తనకు నమ్మకం ఉందని.. ఆయన చేసి తీరుతారని ప్రధాని ప్రకటించారు. దీంతో అమరావతికి కొత్త ఊపిరి వచ్చినట్లు అయింది. అయితే అమరావతి రాజధాని కాకుండా.. సమాన స్థాయిలో అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా ఊపందుకోవడం విశేషం. అమరావతి ప్రాంతంలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ హడావిడి కనిపిస్తోంది. మూతపడిన ఆఫీసులు తెరుచుకుంటున్నాయి. లేఅవుట్ సరిహద్దు రాళ్లకు రంగులు పడుతున్నాయి. లేఅవుట్లలో కొత్తగా ఫ్లెక్సీలు, జెండాలు కడుతున్నారు. వాటి విక్రయాల కోసం మార్కెటింగ్ సిబ్బందిని నియమిస్తున్నారు.2014లో రాష్ట్ర విభజన జరిగింది. తెలంగాణ విభజిత రాష్ట్రం కాగా.. ఏపీ నవ్యాంధ్రప్రదేశ్ గా మారింది. అటువంటి సమయంలో అందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేశారు చంద్రబాబు. దాదాపు 33 వేల ఎకరాల భూమిని రైతుల స్వచ్ఛందంగా అమరావతి రాజధాని కోసం ఇచ్చారు. అది మొదలు తెలంగాణలో ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు చూడడం ప్రారంభించారు. ఆంధ్రుల రాజధాని అమరావతి ప్రపంచ దేశాల్లో భావి నగరంగా మారుతుందని ఆశించారు. అందుకే పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసి ప్లాట్లను విక్రయించే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ భూముల ధరలు ఆకాశానికి అంటాయి. కానీ 2019లో అధికారం చేతులు మారడం.. అమరావతి రాజధాని నిర్వీర్యం కావడం.. మూడు రాజధానులు తెరపైకి రావడం చకచకా జరిగిపోయాయి. అప్పటివరకు జెట్ స్పీడ్ తో వెళ్లిన రియల్ ఎస్టేట్ వ్యాపారం అమాంతం పడిపోయింది. గత ఐదేళ్లలో ఆ రంగం పై ఆధారపడిన వ్యాపారులు, ఉద్యోగులు వీధిన పడిన



పరిస్థితి నెలకొంది. ఇక్కడ వ్యాపారం పెట్టుబడులు పెట్టిన వారంతా లబోదిబోమన్నారు. కానీ ఎట్టకేలకు టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో అమరావతికి కొత్త కళ వచ్చింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి.ప్రస్తుతం అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటోంది. అమరావతిలో పొలాలను ఎక్కడా కొనే పరిస్థితిలో లేదు. కోర్ క్యాపిటల్ పరిధిలో పొలాలు కొనగలిగే రేంజ్ లో కూడా ధరలు లేవు. అమరావతి చుట్టుపక్కల, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఎక్కడ కూడా పొలాలు కొనుగోలు చేయడానికి ధర అందుబాటులో లేదు. ప్రస్తుతం ఒక అమరావతి ప్రాంతంలోనే కాకుండా.. గుంటూరు, విజయవాడ, మంగళగిరి, తెనాలి, బాపట్ల వరకు ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీంతో సామాన్యులు అక్కడ కొనుగోలు చేసే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు.గత అనుభవాల దృష్ట్యా అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పై పెట్టుబడి పెట్టే వారు మాత్రం చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. గతం మాదిరిగా దూకుడుగా అడుగు వేసే పరిస్థితి లేదు. పెట్టుబడి పెట్టాలనుకునే వాళ్లు కొద్ది రోజులు ఆగుదాం అని ఆలోచిస్తున్నారు. మరికొందరు అయితే కేంద్ర ప్రభుత్వం సహాయం, రాష్ట్ర ప్రభుత్వం దూకుడు, పార్లమెంట్లో ప్రత్యేక చట్టం వంటి వాటిని దృష్టిలో పెట్టుకొని భూముల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. అయితే ఒకటి మాత్రం నిజం. గతంతో పోల్చుకుంటే కొనుగోలు సంఖ్య మాత్రం పెరగడం లేదు. ఈ విషయాన్ని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సైతం ధ్రువీకరిస్తోంది. మొత్తానికైతే అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంది. కానీ గత మాదిరిగా దూకుడుగా వెళ్లడం లేదు.

# పనిచేసే వారిని ప్రోత్సహిస్తా

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ అనే మిసైల్ ఉంది. భారతీయులను చంపిన వారిని వదిలిపెట్టకూడదనే లక్ష్యంతో పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పారు" అని అన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడుతున్న సైనికులను ఆయన ప్రశంసించారు.

**వారే నాకు స్ఫూర్తి**

నియోజకవర్గ పర్యటనల్లో తొలుత కార్యకర్తలతోనే సమావేశమవుతానన్న మాటకు కట్టుబడి ఉన్నానని లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు లేనిదే తెలుగుదేశం పార్టీ లేదని, వారి త్యాగాలే పార్టీకి స్ఫూర్తి అని అన్నారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ పత్రాలు చించేస్తుంటే వీరోచితంగా పోరాడిన అంజిరెడ్డి తాత, బూత్‌లో రిగ్గింగ్ అడ్డుకునేందుకు రక్తం చిందించిన మంజులారెడ్డి, మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించిన తోట చంద్రయ్య తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని, మహానాడు నాటికి కమిటీల ఏర్పాటు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**ఏదైనా ఉంటే కూర్చుని మాట్లాడుకుందాం**

పార్టీలో సంస్కరణల కోసం కృషి చేస్తున్నానని, ఏ సమస్య అయినా అందరం కలిసి కూర్చొని సామరస్యంగా పరిష్కరించుకుందామని లోకేశ్ సూచించారు. "2019 నుంచి 2024 వరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. చంద్రబాబు గారిని, నన్ను అనేక ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాం. నియోజకవర్గంలో ప్రత్యేక సమస్యలు ఉన్నందున ఇద్దరు పరిశీలకులను నియమించాం. ఇక్కడ జరిగే ప్రతి విషయం చంద్రబాబు గారికి తెలుసు. ఆయన కూడా కార్యకర్తలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు" అని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమిగా ఏర్పడ్డామని, ప్రధాని మోదీ రాష్ట్రానికి సంబంధించిన అన్ని విజ్ఞప్తులను నెరవేరుస్తున్నారని లోకేష్ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వలేదని, అమరావతి నిర్మాణానికి ప్రధాని మద్దతు పలికారని గుర్తుచేశారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ప్రస్తావించారు. అంతిమంగా, మన కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం చంద్రబాబు పడుతున్న తపనకు మనమంతా అండగా నిలవాలని మరోసారి ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోన్ ఇన్‌ఛార్జి దీపక్ రెడ్డి, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహ యాదవ్, పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, బాబు, నియోజకవర్గ కోఆర్డినేటర్ డా.శ్రీపతిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వానికి అద్భుతమైన ఆలోచన

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి అడ్డంకులు లేకుండా చేరేలా ఈ సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేలా, ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు కావాల్సిన సాంకేతిక తోడ్పాటును ఈ సంస్థ అందజేస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా అందించడానికి వీలుగా మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందిస్తోందన్నారు. ప్రభుత్వ సేవల కోసం ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాల కు రావాల్సిన అవసరం లేకుండా కేవలం తమ సెల్ ఫోన్ లోని వాట్సాప్ ద్వారానే ప్రభుత్వ సేవలు పొందే సదుపాయం కల్పిస్తున్నామ న్నారు. ప్రస్తుతం 290 వరకు వివిధ రకాల సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తున్నా మని, రాబోయే రోజుల్లో వెయ్యి రకాల సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తామని వివరించారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అర్జీలు పెట్టుకునే సదుపాయం కూడా కల్పించామన్నారు. ప్రజలకు సేవలు అందించడమే కాకుండా ఆ సేవలపైన ప్రజల్లో సంతృప్తి చెందారా లేదా అనేది కూడా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి వాటికనుగుణంగా ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపరుస్తున్నామన్నారు. వాతావరణ మార్పులను నిరంతరం పర్యవేక్షించేలా ఆర్టీజీఎస్ లో ప్రత్యేకంగా అవేర్ హబ్ ఏర్పాటు చేసి, వాతావరణం గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించే ఏర్పాటు చేశామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున వినియోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా పయనిస్తోందని చెప్పారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలు డ్రోన్ సేవలు వినియోగించుకునేలా ప్రభుత్వం చేస్తోందన్నారు. భారదేశానికి ఏపీ డ్రోన్ రాజధానిగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలు డ్రోన్ సేవలను విరివిగా వినియోగించుకునేలా ప్రజలకు ప్రోత్సహిస్తున్నామన్నారు. స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పాలనలో, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి సాంకేతికతను వినియోగిస్తున్న తీరు ఆదర్శప్రాయమన్నారు. ప్రభుత్వాలకు ఆర్టీజీఎస్ లాంటి ఒక కేంద్రీకృత పర్యవేక్షణ వ్యవస్థ ఎంతో అవసరమని, దేశంలో మిగిలిన రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలుస్తున్నందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు.

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

-మొదటిపేజీ తరువాయి



కొనసాగుతున్నాయి. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

**అల్లూరి జిల్లాలో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టులు మృతి**

మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## నూతన భాదితులు స్వీకరించిన ఎంపీడీవో శిరీష



**గుడిపాల స్వర్ణసాగరం మే 7**

గుడిపాల మండలం నూతన ఎంపీడీవోగా శిరీష బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శిరీష మాట్లాడుతూ గతంలో తాను అనకాపల్లి డిప్యూటీ ఎంపీడీవోగా పని చేస్తున్నాను అని తెలిపారు. ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు గుడిపాల మండల ఎంపీడీవోగా నియమించారని తెలిపారు. మండల అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని మీడియా సమావేశంలో తెలిపారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందుబాటులో చేరవేస్తానని ఎంపీడీవో శిరీష తెలిపారు..

## టిడిపిలోకి పాపారెడ్డి మనోజ్ రెడ్డి

**సత్యవేడులో లోకేష్ సమక్షంలో చేరిక**

**ఆశాభావం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు**




**వాకాడు స్వర్ణసాగరం మే 7**

వాకాడు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్, పాపారెడ్డి మనోజ్‌కుమార్‌రెడ్డి బుధవారం సత్యవేడులో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఆయన గత 2014లోనూ టిడిపిలో చేరి వాకాడు ఏఎంసీ చైర్మన్ పదవిని చేజిక్కించుకున్నారు. మనోజ్ కుమార్‌రెడ్డికి మంచి వ్యక్తిత్వం, సేవ చేసే గుణం, ఆత్మీయ పలకరింపు వంటి సుగుణాలు తోడవడంతోపాటు ఆయన గూడూరు ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్‌కు అత్యంత సన్నిహితుడుగా ఉండటంతో అప్పట్లో వాకాడు మండల రాజకీయం ఆయన మాటే శాసనంగా నడిచింది. తరువాత జరిగిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో ఆయన వైసీపీలో చేరారు. కానీ మండలంలో క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీలో చేరమని ఆయన అనుచర వర్గం ఎన్నోసార్లు సూచించినప్పటికీ మౌనం వహిస్తూ వచ్చారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపుమేరకు నేడు మళ్లీ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

**టీడీపీ కార్యకర్తల్లో ఆశాభావం:** టిడిపి అధికారం చేపట్టాక చోటుచేసుకున్న అనేక రాజకీయ పరిణామాలలో మండలంలో కార్యకర్తలకు భరోసా దూరమైందనే చెప్పాలి. దీంతో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంతో శ్రమించి పనిచేసిన వారు తమ బాధలను, అవసరాలను ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఏమీ చేయలేక మిన్నకుండిపోయారు. కేవలం నాయకులుగా ఉన్నవారు మాత్రమే ఎమ్మెల్యే వద్దకు వెళ్లి పనులు చేయించుకుంటూ కాలం వెలదీస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పాపారెడ్డి మనోజ్‌కుమార్‌రెడ్డి టిడిపిలో చేరిక గ్రామీణ స్థాయి కార్యకర్తల్లో ఆశాభావాన్ని రేకెత్తిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## వివాహా వేడుకలో కనిగిరి వైసీపీ ఇంచార్జీ

### డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి స్వర్ణ సాగరం మే 07**

గుంటుపల్లి గ్రామంలోనీ హనుమంతు వెంకటనరసింహ - నాగమ్మల కుమారుడు వీరబ్రహజీ - వెంకట శ్రావణిల వివాహం వేడుకల్లో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని వధువరులను ఆశీర్వారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ టీసీ లక్ష్మీకాంతం ఒకేరెడ్డి, యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, శీలం సుదర్శన్, గాండ్ల పర్తి ఆదినారాయ రెడ్డి, వాకమళ్ళ రాజశేఖర్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట స్వామి రెడ్డి, కాకర్ల మదు, నరాల కృష్ణా రెడ్డీ తదితరులు పాల్గొన్నారు

# నిత్యావసర సరుకులు అందించాలని మొగిలి గ్రామస్తులు ధర్నా

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 7 :

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు గత రెండు సంవత్సరాల నుండి నిత్యావసర సరుకులు సక్రమంగా అందడం లేదని ఇదివరకే గత ప్రభుత్వంలో తహసీల్దార్ కు అర్జీలు సమర్పించిన నిత్యావసర సరుకులు అందలేదని అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న ప్రస్తుత ప్రభుత్వంలో కూడా నిత్యావసర సరుకులు అందకపోవడంతో ఎన్నోసార్లు అర్జీలు సమర్పించిన, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ కు తెలిపిన ఇంతవరకు రేషన్ సరుకులు సక్రమంగా ఇవ్వలేదని మే నెలకు 1450 కేజీలు బియ్యం తక్కువ రావడంతో డీలర్ ప్రజలకు సక్రమంగా అందించకపోవడంతో రేషన్ దారులకు ప్రతి నెల బియ్యం అందకపోవడం అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామ ప్రజలు బుధవారం మండల తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ను గ్రామస్తులంతా కలసి మహిళలతోపాటు అర్జీ రూపంలో విన్నవించి తమ మొగిలి గ్రామస్థులకు రేషన్ అధించేవరకు పోమని తహసీల్దార్ కార్యాలయం ముందర కాలి సంచులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు అనంతరం తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పై అధికారులకు సమస్యను తెలిపి సమస్యను పరిష్కరిస్తామని తెలపడంతో ఇలాగె కొన్ని నెలలుగా చెబుతున్నారని మొగిలి గ్రామస్తులు ఆగ్రహ వేషానికి గురై మండల కార్యాలయం ముందు గోనె సంచులతో ధర్నా నిర్వహించారు ఇలా మండల కార్యాలయంలో పరిష్కారం కానీ ఎడల చిత్తూరు కలెక్టర్ వారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని మొగిలి గ్రామస్తులు తెలిపారు.కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు మంజునాథ్,ధనుంజయ నాయుడు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




# ఐ డి ఎఫ్ సి బ్యాంక్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి:జిల్లా కలెక్టర్



జిల్లాలో ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ మొదటి బ్రాంచ్ ప్రారంభం.

చిత్తూరు,స్వర్ణ సాగరం, మే 07 :

ఐ డి ఎఫ్ సి బ్యాంక్ తమ శాఖలను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు.చిత్తూరు నాయుడు బిల్డింగ్ వద్ద నూతనంగా ఏర్పాటు అయిన ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ బ్రాంచ్ ను జిల్లా కలెక్టర్ ఐ డి ఎఫ్ సి బ్యాంక్ స్టేట్ హెడ్ గోపి తో కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐ డి ఎఫ్ సి బ్యాంక్ జిల్లాలో రైతులకు విరివిగా ఋణాలు అందించాలని, జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో వివిధ రకాల బ్యాంకు లకు సంబంధించి 350 పైగా బ్రాంచ్ లు ఉన్నాయని, ఐ డి ఎఫ్ సి బ్యాంక్ బ్రాంచ్ లను గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసి రైతులకు విరివిగా ఋణాలు అందించాలని, ఋణ సౌకర్యం అందించగలిగితే వ్యవసాయం, ఉద్యాన పంటలు, పాడి పరిశ్రమల పై ఆధారపడిన రైతుల ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందన్నారు.జోనల్ హెడ్ వేణు గోపాల్ రాజు మాట్లాడుతూ ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ బ్రాంచ్ ను చిత్తూరు పట్టణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. ఐ డి ఎఫ్ సి బ్యాంక్ ద్వారా చిన్న, సన్నకారు రైతులకు నుండి చిన్నతరహా పరిశ్రమల వరకు ఋణాలు కల్పించడం జరుగుతుందన్నారు. బ్యాంక్ లో 24 %ఇ% 7 పని చేసే అధునాతన సిడిఎం మెషిన్ ఉందని, ఆధర్ తో నిమిత్తం లేకుండా ఫింగర్ ప్రింట్ తో సేవలను అందించడంజరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి దుర్గా రామక్రిష్ణ, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, బ్యాంక్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన......మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



కనిగిరి స్వర్ణ సాగరం మే 07 :

తాడేపల్లి లోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లు,పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు హాజరయ్యారు.ఈ సందర్భంగా తనను విశాఖపట్నం పార్లమెంటు పరిశీలకులు గా నియమించినందుకు జగన్మోహన్ రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో వైఎస్సార్ సీపి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేసినట్లు కదిరి బాబురావు తెలిపారు.

# 50% సబ్సిడీతో పాడి రైతులకు సమీకృత దాణ సరఫరా



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మే7 :

ఈరోజు అనగా 7.5.202వ తేదీన ఇందుకూరుపేట మండలం ఇందుకూరుపేట జగదేవిపేట ముదివర్తి పాలెం మైపాడు పశు వైద్యశాలల పరిధిలోని గ్రామాలకు 50 శాతం సబ్సిడీ తో 7 టన్నులు దాణ ను పాడి రైతులకు సరఫరా చేయబడినది. ఈ దాణ వేయుట వలన పాడి రైతులకు పాల దిగుబడి పెరిగి పశు ఆరోగ్యంగా ఉంటుంది ఎండాకాలం పాల దిగుబడి తగ్గకుండా చేస్తుంది ఈ దాణ ఆరు సంవత్సరాల క్రితం రైతులకు సరఫరా చేయబడినది మరల ఇప్పుడు సరఫరా చేయబడుతున్నది.. ఇకనుంచి ఈ దాణలు మూడు పశువులు ఉండే రైతులకు నెలకు మూడు బస్తాల చొప్పున మూడు నెలలకి 450 కేజీలుగా సరఫరా చేయబడును.. ఈరోజు ప్రాంతీయ పశు వైద్యశాలలో ఈ దాణ సరఫరా ఇందుకూరుపేట పశు వైద్యశాల ఏడి డాక్టర్ బి మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు సమక్షంలో 30 బస్తాలను 30 మంది రైతులకు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో రాంప్రసాద్ నాయుడు,నెట్రంబాక భాస్కరు దాసరి సుబ్రహ్మణ్యం పేదురు రామచంద్రయ్య పశువైద్యశాల సిబ్బంది ఎల్ ఎస్ ఏ రవి ఏ హెచ్ ఏ లు రమేషు,మౌనిక డీఈవో శీను రైతులు పాల్గొన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# ఆయిల్ ఫామ్స్ పంటపై శిక్షణనుసద్వినియోగం చేసుకోండి

హార్టికల్చర్ అధికారి లోకేష్

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: ( మే 7) :

తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం చేకూర్చే పంటగా ప్రస్తుతం ఆయిల్ ఫామ్స్ ఉందని, రైతులందరూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని హార్టికల్చర్ అధికారి లోకేష్ తెలిపారు. 40 40 అయితే సేవా కేంద్రం నందు గురువారం 2:30 గంటలకు ఆయిల్ ఫామ్స్ పై శిక్షణా కార్యక్రమం తో పాటు. , రైతుకు భయపడే విధంగా వివిధ పంటలకు అవగాహన కార్యక్రమం కల్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులందరూ పాల్గొని ఉద్యాన శాఖ వారు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకొని లాభదాయక పంట సాగుకు మార్గదర్శకులుగా కావాలని సూచించారు.

# ఉరుసు కి బందోబస్తు సమకూరుస్తామన్న సీ.ఐ జయచంద్ర





కృతజ్ఞతలు తెలిపిన పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ

రేణిగుంట స్వర్ణ సాగరం మే 07 :

గౌసియా ఆశ్రమం మిరియాల బాబా దర్గా 66వ వార్షిక ఉరుసు ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమ పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరి తమ శిష్య బ్రిందం తో రేణిగుంట పోలీస్ ఇన్స్పెక్టర్ జయ చంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువా తో సత్కరించి ఉత్సవ మహోత్సవానికి ఆహ్వానించారు. సీ.ఐ జయచంద్ర, పీఠాధిపతి ఆహ్వానాన్ని మర్యాద పూర్వకంగా స్వీకరించి ఆశ్రమ ఉరుసు ఆహ్వాన పత్రిక ఇవ్వటానికి విచ్చేసిన మిరియాల బాబా ఆశ్రమ బృందాన్ని అభినందించారు. అనంతరం పీఠాధిపతి తో ఉరుసు వివరాలు మరియు విచ్చేసే భక్తుల సంఖ్యా వివరాలు తెలుసుకొని అందుకు అనుగుణంగా ఉరుసు మొదటి రోజు 09–05–25 గందోత్సవానికి మరియు రెండవ రోజు 10–05–25 ఖవ్వాలి ప్రోగ్రాం కి పోలీస్ బందోబస్తు సమకూరుస్తామని తెలిపారు. ఇందుకు పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ డీఎస్పీ శ్రీనివాసులు రావు, సీ.ఐ జయచంద్ర, ఎస్.ఐ అరుణ్ కుమార్ రెడ్డి మరియు రేణిగుంట పోలీస్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ట్రస్టీ ముజాహిద్ హయాత్ ఖాదరీ, ఆం.ప్ర మాషాయక్ అసోషియేషన్ రేణిగుంట మండల అధ్యక్షులు రైటర్ మహబూబ్ బాషా, ఫాన్సీ షాపు జాఫర్, బాలాజీ, ఎలెక్ట్రిక్ మాబా తనయుడు తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు చట్టాలపై అవగాహన




కనిగిరి స్వర్ణసాగరం మే 7 :

మేడే వారోత్సవాల్లో భాగంగా బుధవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పి వి ఆర్ పార్క్ నందు అసంఘటిత కార్మికులకు చట్టాలపై అవగాహన కలిగించారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్ మాట్లాడుతూ వేతన సవరణ చట్టం, హక్కులు, బాధ్యతల గురించి తెలియజేశారు.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి న్యాయ సలహాలను పొందవచ్చునని సూచించారు.రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కార్మిక శాఖ సహకారంతో వివిధ ప్రభుత్వ శాఖలు,గుడ్ హెల్ప్,పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులకు వారం రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.కార్మిక శాఖ అధికారి సుబ్బారాయుడు కార్మిక శాఖలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల గురించి తెలియజేశారు.కార్యక్రమంలో న్యాయవాదుల గుమస్తాల సంఘం అధ్యక్షులు సయ్యద్ యాసిన్,పోలీస్ బాలకృష్ణ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ.35 లక్షలతో అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





చిత్తూరు, స్వర్ణ సాగరం,మే 07 :

అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ ఉన్న అంబులెన్స్ ద్వారా అత్యవసర పరిస్థితిలో ప్రజల ప్రాణాలు రక్షించవచ్చు. పాక్ తీవ్రవాద చర్యకు బదులిస్తూ భారత్ చేసిన వైమానిక దాడులకు చిత్తూరు నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు:చిత్తూరు ఎంఎల్ఏ , సామాజిక భాద్యతలు నిర్వహించడంలో రాజన్న ఫౌండేషన్స్ దాతృత్వాన్ని చాటడంలో ముందుంటుంది.భారత ప్రభుత్వం ఆర్మీ ద్వారా ఆపరేషన్ సింధూర్ ను సమర్థవంతంగా నిర్వర్తించింది:పూతలపట్టు ఎంఎల్ఏ.చిత్తూరు జిల్లా నా పుట్టినిల్లు. అమరా ఆసుపత్రి తరపున అత్యవసర వైద్యం అందించడానికి సిద్ధంగా ఉన్నాం:అమర్ రాజా హాస్పిటల్ ఎండి.రాజన్న ఫౌండేషన్స్ ద్వారా కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద చిత్తూరు జిల్లాకు ఒక అంబులెన్స్, పాఠశాల ఆధునీకరణకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ.35 లక్షల విలువ గల అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబ్యులెన్స్ ను చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్, కె.మురళి మోహన్ లతో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద,అమర్ రాజా ఆస్పత్రి ఎండి డా.రమాదేవి,చుడా చైర్ పర్సన్ కటారి హేమలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజన్న ఫౌండేషన్ ద్వారా కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు రూ.35 లక్షలతో అంబులెన్స్, పూతలపట్టు నియోజకవర్గం పి.కొత్తకోట పాఠశాలకు రూ.15 లక్షలు మొత్తం రూ.50 లక్షల రూపాయలు అందించడం జరిగింది. అంబులెన్స్ లో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ మరియు అడ్వాన్స్ సి ఆర్ పి సౌకర్యం ఉన్నాయన్నారు.జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం కోరిక మేరకు రాజన్న ఫౌండేషన్ ద్వారా అందించిన అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడంలో సహాయపడుతుందన్నారు. పాక్ తీవ్రవాద చర్యకు బదులిస్తూ భారత్ చేసిన వైమానిక దాడులకు చిత్తూరు నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు తెలిపారు. తీవ్రవాదాన్ని తరిమికొట్టడానికి భారత ప్రధాని నరేంద్ర మోడి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం, భారత సాయుధ దళాలు తీసుకుంటున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నానన్నారు.పూతలపట్టు ఎంఎల్ఏ మాట్లాడుతూ... కార్పొరేట్ సామాజిక భాద్యతలో భాగంగా రాజన్న ఫౌండేషన్స్, అమరాజ సంస్థ, అమరా ఆసుపత్రి సంయుక్తంగా జిల్లాకు అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ కలిగిన అంబులెన్స్ మరియు పి.కొత్తకోటలో ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణకు ఆర్థిక సహాయం అందించారన్నారు. పూతలపట్టు నియోజకవర్గం పి.కొత్తకోట నుండి చంద్రగిరి నియోజకవర్గం వరకు ఉన్న జాతీయ రహదారిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నవని, క్షతగాత్రులకు అత్యవసర వైద్య సహాయంతో ఆసుపత్రికి తరలించడానికి ఈ అంబులెన్స్ ఉపయోగపడుతుందన్నారు. సామాజిక భాద్యతలు నిర్వహించడంలో అమరాజ సంస్థ, అమరా ఆసుపత్రి, రాజన్న ఫౌండేషన్స్ తమ దాతృత్వాన్ని చాటడంలో ముందుటారన్నారు. ప్రభుత్వానికి సహకారం అందిస్తున్న సంస్థకు పూతలపట్టు నియోజక వర్గం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారత ప్రభుత్వం ఆర్మీ ద్వారా ఆపరేషన్ సింధూర్ ను సమర్థవంతంగా నిర్వర్తించిందని, ఉగ్రమూకల ను అంతం చేయడంలో భారత ప్రభుత్వానికి పూతలపట్టు నియోజకవర్గ ప్రజల తరఫున పూర్తి మద్ధతు తెలుపుతున్నామన్నారు.అమర్ రాజా ఆస్పత్రి ఎండి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి రూ.35 లక్షలతో అంబులెన్స్ ను అందించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర వైద్య సేవలను అందించడంలో వైద్య వ్యవస్థ భవిష్యత్తు లో మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నానన్నారు. చిత్తూరు జిల్లా తన పుట్టినిలు అని, అత్యవసర వైద్య సేవలు అందించడం లో అమరా ఆసుపత్రి తరపున సహాయం అందించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డా.పద్మాంజలి, మెడికల్ సూపర్ండెంట్ డాక్టర్ ఉషశ్రీ అపోలో హెడ్ నరేష్ కుమార్ రెడ్డి సంబంధిత డాక్టర్లు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశ్రమంలో సమరయోధుల జయంతులు వర్ధన్తులు



**ఇందుకూరుపేట స్వర్ణసాగరం మే7 :**

మండలంలోని పల్లిపాడుసత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో బుధవారం కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ జాతీయ గీత రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి, అదే విధంగా మన్యం వీరుడు స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం జరిగింది.ముందుగా కమిటీ సభ్యులు గంపల.మంజుల, మరియు గంటా విజయశ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి మరియు అల్లూరు సీతారామరాజు చిత్రపటానికి మాల వేసి నివాళి అర్పించారు.అనంతరం కో కన్వీనర్ నెల్లూరు.రవీంద్రారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఒక్కోక్కరు ఒక్కో విధంగా పోరాటం చేశారు. కొందరు బ్రిటిషర్లపై తిరగబడి పోరాటం చేస్తే, మాతృభూమికి దాస్యవిముక్తి కలిగించటానికి మరికొందరు తమ రచనలు, కవితలు ద్వారా ప్రజల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించారు. అటువంటి కోవకు చెందిన వ్యక్తుల్లో ఒకరు విశ్వకవి, జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ అని తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యులు కందికట్టు రాజేశ్వరి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారు. 1924 మే 7న శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి. ఈ సందర్భంగా ఆ మహావీరుడిని ఒకసారి స్వతంత్ర పోరాట కేంద్రమైన మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం తరపున ఆయన ఒక్కసారి, ప్రజలందరూ స్మరించుకుందాం అని తెలియజేశారు. కమిటీ సభ్యులు షేక్. అల్లా బక్షు గారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్థాపించి స్వతంత్ర పోరాట కేంద్రం అయినటువంటి మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం ద్వారా నేటితరం యువతలో దేశభక్తిని పెంపొందించే విధంగా మన స్వతంత్రం కోసం ప్రాణాలర్పించినటువంటి ఎందరో నాయకుల కార్యక్రమాలను ఇక్కడ జరపడం వారు చేసినటువంటి త్యాగాలను గుర్తు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ వంతంగా ముగిసిన ఎన్ సి సి నేవల్ క్యాంపు

**వెంకటాచలం స్వర్ణసాగరం మే7 :**

10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి, నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ మరియు క్యాంపు కమాండెంట్ గణేష్ గొదంగవే అధ్యక్షతన జరిగినయన్ సి సి యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని సరస్వతి నగర్ అక్షర విద్యాలయ నందు గత పది రోజులుగా జరిగిన క్యాంపును జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సందర్శించారు. నిన్న సాయంత్రం కేడేట్లు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి పులకించి వివిధ విభాగాలలో ప్రతిభ కన బరచిన ఎన్ సి సి కేడేట్లకు ప్రతిభా ధ్రువీకరణ పత్రాలు,జ్ఞాపికలు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ ఎన్సీసీలో చేరే అవకాశం అందరికీ రాదని ఎన్సిసి లో చేరినందుకు మీరు అదృష్టవంతులని ఎన్సీసీలో చేరడం వల్ల విద్యార్థుల్లో దేశభక్తి సామాజిక సేవ నాయకత్వ లక్షణాలు పోరాటపటిమ సేవా భావం తదితర ఎన్నో మంచి లక్షణాలు అలవాడతాయని తద్వారా ఉత్తమ పౌరులుగా ఎతగడానికి ఎన్సీసీ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఈ పది




రోజులపాటు జరిగినటువంటి శిక్షణలో ఇటువంటి మరెన్నో విషయాలను మీరు తెలుసుకుని ఉంటారని విద్యార్థుల్లో జాతీయ సమగ్రతను పెంపొందించడానికి ప్రతి పాఠశాలలో ఎన్సిసిని ప్రవేశపెడతామని అన్నారు. అనంతరం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ యతి రాజ్, క్యాంప్ కమాండెంట్ గణేష్ గొదంగవే క్యాంప్ అడ్జటెంట్ గుండాల నరేంద్ర బాబు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్సిసి క్యాడేట్ల తో కలిసి విందును ఆరగించారు. పది రోజుల ఎన్సిసి క్యాంపు ముగింపు సందర్భంగా క్యాంపు కమాండెంట్ గణేష్ గొదం గవే డ్రిల్లు, ఫైరింగ్, రాత పరీక్ష, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనపరిచిన కేడేట్లకు సర్టిఫికెట్లు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి క్యాంపు అడ్జటెంట్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,థర్డ్ ఆఫీసర్లు మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి,దివ్య, పి ఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఆఫీస్ సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షిప్ మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ ఎస్. వి. రామన్, కార్యాలయ సిబ్బంది షెహనాజ్ బేగం, కల్పన, సుజాత, వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన 600 మంది ఎన్ సి సి కేడేట్లు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన: శిక్షణ కలెక్టర్, డి ఆర్ ఓ.



**చిత్తూరు, స్వర్ణసాగరం,మే 07 :**

భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారతీయ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్,శిక్షణ కలెక్టర్ నరేంద్ర పాడల్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ పాత గ్రీవిన్స్ హల్ నందు శిక్షణ కలెక్టర్ నరేంద్ర పాడల్ తోకలసి అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారతీయ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుని తెలిపారు. స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజుసాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తెలిపారు.జాతికి అల్లూరి సీతారామరాజు చేవలు చాలా గొప్పవని, అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఎస్.మూర్తి.కలెక్టరేట్ ఏ ఓ.కులశేఖర్, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీతో కూడిన రుణం అందించి తోడ్పడండి. తహసిల్దార్ కు వినతి..



**కనిగిరి స్వర్ణ సాగరం మే 07 :**

మే 2 వ తేదీన భారీవర్షం, పిడుగుపాటుకు గురై కనిగిరి మండలం పోలవరం పంచాయతీ నిమ్మ మహేశ్వరపురం నివాసి నూకతోటి శివపార్వతికి చెందిన 20 మేకలు మృతి చెందినవి.చనిపోయిన మేకల విలువ ఐదు లక్షల వరకు ఉంటుంది.పిడుగుపాటుకు మొత్తం 20 మేకలు చనిపోవడంతో తమకు బ్రతుకు దెరువు లేకుండా పోయిందని,తాము అప్పులపాలయ్యామన్నారు.కావున చనిపోయిన మేకకు 25000 రూపాయలు వంతున 50% సబ్సిడీతో 5 లక్షలు రుణం అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలసినదిగా తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పీవీ శేషయ్య, శాలివాహన సంఘం నాయకులు ఆలమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కూటమిపాలనలో కొత్త రేషన్ కార్డులు



**గిరిజనులకు అవగాహన కలిగించిన జనసేన నేత బొబ్బేపల్లి**

**పొదలకూరు స్వర్ణ సాగరం మే7 :**

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నిన్నటి రోజు రాష్ట్రంలో రేషన్ కార్డుల స్మార్ట్ కార్డు ప్రక్రియ ప్రవేశ పెట్టడంతో పాటు ఆరు అంశాలు ఈ రేషన్ కార్డు నమోదు ప్రక్రియను వివరించడం జరిగింది. అందులో భాగంగా ఏదైతే అట్టడుగునున్న పేద గిరిజనులు ఇప్పటికే కూడా రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్నారు వాళ్ళందరూ కూడా రేషన్ కార్డులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాల్సిందిగా కోరుతూ కొత్త రేషన్ కార్డులు నమోదు అడ్రస్ మార్పు చేర్పులు కొత్త పేరు నమోదు పేరు తొలగింపు ఇవన్నీ కూడా సచివాలయంలో ఆన్లైన్ ద్వారా రేషన్ కార్డు ని పొందవలసిందిగా కోరుచు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందడం జరుగుతుంది కూటమి ప్రభుత్వం సర్వేపల్లి నియోజకవర్గంలోని కూటమి నాయకులందరూ కూడా తమ గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరైతే అర్హత ఉండే రేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారు అందరికీ కూడా దగ్గరుండి సచివాలయాలకు అందుబాటులో ఉండే రేషన్ కార్డులు ఇప్పించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఏఎం సి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, సుబ్రహ్మణ్యం మధు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ కు సాదర స్వాగతం పలికిన కొలా ఆనంద్



**రేణిగుంట స్వర్ణ సాగరం మే 07 :**

సత్యవేడు శ్రీ సిటీలో ఎల్జి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు శంకుస్థాపన కోసం తిరుపతి విమానాశ్రయం చేరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి, బీజేపీ పార్టీ జాతీయ నాయకులు కోలా ఆనంద్, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తో కలిసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నారా లోకేష్ శ్రీకాళహస్తిలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## బంగారుపాళ్యం మండల కేంద్రంలో టిడిపి నాయకుడు ఎన్ పీ విక్రం జన్మదిన వేడుకలు





**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 7 :**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో నలగాంపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఎన్ పీ విక్రమ్ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని బి పి కే ఎస్ కాంప్లెక్స్ ముందర భారీ కేక్ కట్ చేసి పార్టీ అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు.అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి మండలం లోని 41 పంచాయతీలోని యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి జనార్ధన్ గౌడ్, కోకా ప్రకాష్ నాయుడు, తగ్గువారిపల్లి లోకనాథ్ నాయుడు,హేమచంద్ర నాయుడు,సూరి నాయుడు,బిసి రవీంద్రనాయుడు, బెజవాడ చందు,బెజవాడ నవీన్,రాగిమానుపెంట బాలకృష్ణ నాయుడు,మంజునాథ్, జాకీర్,షబిర్,మహేష్,తుంబకుప్పం రమేష్,గిరి,గురుస్వామి యాదవ్,సంక్రాంతిపల్లి హరి,రమేష్,నలగాంపల్లి బిసి నాయకులు వెంకటేష్,శివ,బాలకృష్ణ నాయుడు,స్వామి దాస్, గిరి,లోకేశ్వర్,దాము, నలగాంపల్లి బీసీ కాలనీ యూత్, దేవాని, రాధికా,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయ జాతీయ పురస్కారం-2025అందుకున్న కవులు

**వి.కోట స్వర్ణ సాగరం మే 7 :**



చిత్తూరు జిల్లా వి.కోట మండలము ఆచార్య ఆత్రేయ 105వ జయంతి వేడుకలు భారతీయ రచయితల సమాఖ్య (దక్షిణభారతదేశం )ఆధ్వర్యంలో చిత్తూరు పట్టణంలో ఘనంగాజరిగినవి. ఈ సందర్భంగా వి. కోట పట్టణంకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, కవులు అయిన డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం, డాక్టర్ జి. శాంతకుమారిల కు ఆచార్యఆత్రేయ జాతీయ పురస్కారం. 2025.అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కవిసమ్మేళనం లో వీరు తమ కవితా గానం తో అలరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య జాతీయ అధ్యక్షులు డాక్టర్ మద్రి పూడి దేవేంద్ర రావు, డాక్టర్ సి. నారాయణరెడ్డి, ప్రముఖ కవులు టి.గోవిందన్. సోము ఉమాపతి,నందిపాటి చక్రపాణి, కోటీశ్వర మొదిలియార్ గొడుగు చింత గోవిందయ్య.డాక్టర్ కె.సి. లావణ్య.రాజు,మునింద్రా. రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



**పూతలపట్టు స్వర్ణసాగరం మే 7 :**

సేంద్రియ ఎరువులతో వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ నాగపద్మిని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కిల్ ఆఫ్ చిత్తూర్ డిజిటల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా పూతలపట్టు మండలం బైటపల్లి గ్రామపంచాయతీ రైతు సేవ కేంద్రంలో పంటల సాగులో ఆధునిక టెక్నాలజీ పై అవగాహన కల్పించారు స్మార్ట్ ఫోన్ ద్వారా పంటల సాగులో రైతులకు ఉపయోగపడే యాపులు గురించి సమగ్రంగా వివరించారు వ్యవసాయ ఛానల్స్ అయినా పాడిపంటలు తెలుగు బడి రైతు నేస్తం యూట్యూబ్ వంటి ఛానల్స్ ద్వారా నూతన వ్యవసాయ పద్ధతిలో తెలుసుకోవచ్చని పేర్కొన్నారు మరియు డిజిటల్ పేమెంట్స్ ద్వారా వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు రసాయనిక పదార్థాలు కొనుగోలు చేయడం వివరించారు రైతులకు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ వ్యవసాయ మెలకువలు కూలంకషంగా చర్చించారు ఈ కార్యక్రమంలో బయటిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రామ తులసి సచివాలయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం



**పెళ్లకూరు స్వర్ణసాగరం మే 7.:**

రాష్ట్ర విద్యాశాఖ, ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మంత్రి నారా లోకేష్ కు మండల కేంద్రమైన పెళ్లకూరు వద్ద బుధవారం సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈనెల 8న శ్రీసిటీలో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన సత్యవేడుకు బయల్దేరిన మంత్రికి పెళ్లకూరు వద్ద ఘన స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. పార్టీకి చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరూ కలిసి అభివృద్ధి పదంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవాల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, నాయకులు చైతన్య కృష్ణారెడ్డి, రాజారెడ్డి, రాకేష్ రెడ్డి, వేణు రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రసాద్ నాయుడు, హరి నాయుడు, యుగంధర్, పోలయ్య, పరుశురాం, సిద్ధుల నాయుడు, మురళి నాయుడు, శేఖర్ నాయుడు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడులపై కదం తొక్కిన జర్నలిస్టులు

## సింధూర్ ఆపరేషన్ పై గళం వినిపించిన పాత్రికేయులు

రేణిగుంట స్వర్ణ సాగరం మే 07 :

రేణిగుంట పట్టణంలో జర్నలిస్టులు సింధూర్ ఆపరేషన్ విజయవంతం పై ర్యాలీ పెహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకున్న నేపథ్యంలో రేణిగుంట జర్నలిస్టులు పట్టణంలో రైల్వే ప్రాంగణంలోని కస్తూరి బా సమేత గాంధీ విగ్రహం నుండి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వరకు భారత్ మాతాకు జై జవాన్ మేరా భారత్ మహాన్, అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి పెద్ద ఎత్తున పుర ప్రజల మద్దతు లభించింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద పాకిస్తాన్ కు వ్యతిరేకంగా ఖబర్దార్ పాకిస్తాన్ అంటూ నినాదాలు చేస్తూ పాకిస్తాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మణి, వరప్రసాద్, భాగ్య రాజ్, మురళి రాయల్, చిన్నారావ్, మధు రాయల్ మాట్లాడుతూ ఈరోజు భారతదేశం సత్తా మరోసారి పాకిస్తాన్ కు తెలిసిందన్నారు. నేడు జరిగిన సింధూర ఆపరేషన్లో కరుడుగట్టిన పాకిస్తాన్ ఉగ్రవాదులు భారత సైన్యం చేతిలో హతమయ్యారు ఒక్కసారిగా ప్రపంచ దేశాలన్నీ భారత్ చేసిన పనిని సమర్థించడం కాకుండా పలు దేశాలు భారతదేశానికి మద్దతు ప్రకటించాయన్నారు. భారతదేశంలో కులాలు వేరైనా మతాలు వేరైనా ప్రాంతాలు వేరైనా తామంతా భారతీయులమని ప్రతి భారతీయుడు గుండెపై చేయి వేసుకొని పాకిస్తాన్ కు వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఒక్కసారి మరలా దేశంలో జాతీయ సమైక్యత భావం ప్రతి ఒక్కరిలో ఏర్పడిందని సింధూర్ ఆపరేషన్ చర్యతో విలేకరుల అంతా ధీమా చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు (విద్యాసాగర్), రిహాన్, రమేష్, సత్యరాజ్, మురళి యాదవ్, కిరణ్, పాకాల మురళి, మహమ్మద్, బాలు, అప్సర్, నాగూర్ మరియు మనోజ్ పాల్గొన్నారు.






## తిమ్మసముద్రం సచివాలయం ఆకస్మిక తనిఖీ..!!



### సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు..!!

### రికార్డులు, సిస్టం పనితీరుపై ఆరా..!!

### ప్రభుత్వం తలపెట్టిన సర్వేలు పూర్తి చేయండి..!!

### కే వి బి పురం మండలం ఎంపీడీవో మాలతి

స్వర్ణ సాగరం కె వి బి పురం:

కె వి బి పురం మండలంలోని తిమ్మసముద్రం సచివాలయాన్ని ఎంపీడీవో వి. బి. మాలతి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను సిస్టం పనితీరును పరిశీలించారు అనంతరం సిబ్బంది సమయపాలన పాటించాలని అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం తలపెట్టిన సర్వేలు పూర్తి చేయాలని ఆదేశించారు. 15 రకాల సర్వే నిర్వహణ కు ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ప్రస్తుతం 12 రకాల సర్వేలు మండలంలో కొనసాగుతూ ఉంటుండగా 19 సచివాలయాల పరిధికి సంబంధించి సర్వే నిర్వహణను పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రతి సచివాలయ సిబ్బంది సర్వే పై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయకపోతే వృత్తిరీత్యా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రత్యేకించి వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య ఉత్పన్నమవ్వకుండా చూడాలన్నారు.

## పల్లె నిద్రలో భాగంగా చిన్నారులకు బుక్స్ పంపిణీ చేసిన సీ.ఐ జయ చంద్ర





రేణిగుంట స్వర్ణ సాగరం మే 07 :

పల్లెనిద్ర లో భాగంగా రేణిగుంట మండలం తారకరామ నగర్ ప్రజలని ముఖాముఖి గా కలిసి వారి సమస్యలను నేరుగా తెలుసుకొని, గంజాయి నిర్మూలనకి, సైబర్ క్రైమ్ మరియు మహిళల పై జరుగుతున్న అత్యాచారాల మీద అవగాహన కల్పించారు. అనంతరం సీ.ఐ జయ చంద్ర వేసవికాలం పాఠశాల సెలవుల్లో ఉన్న చిన్న పిల్లలకు పుస్తకాలు, డ్రాయింగ్ బుక్స్, పెన్నులు మరియు పెన్సిల్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తారకరామ నగర్ వాసులు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న: జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



చిత్తూరు, స్వర్ణ సాగరం,మే 7 :

ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బుధవారం వెలగపూడి నుండిఆపరేషన్ సింధూర్ అనంతర సివిల్ డిఫెన్స్ కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి సి ఎస్ డి జి పి టూరిజం ఎండోమెంట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆర్ అండ్ బి హెల్త్ శాఖ లతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు చిత్తూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీసుకుంటున్న భద్రతా చర్యలు, సన్నద్ధతపైనా... అలాగే మాక్ డ్రిల్స్ నిర్వహణ, ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించడంపైనా చర్చించారు. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై మాట్లాడారు.'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో అన్ని స్థాయిల్లో అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలి. కేంద్రం సైతం రాష్ట్ర ప్రభుత్వాల సన్నద్ధతపై పలు సూచనలు చేసింది. వాటిని పూర్తిగా అమలు చేయాలి. ఇలాంటి సమయంలో అన్ని శాఖలు అత్యంత సమన్వయంతో పనిచేయాలి. ప్రజలు ఆందోళన చెందకుండా చూడాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇలాంటి సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలి. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే... అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తీర ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. టీటీడీ వంటి చోట్ల ప్రత్యేక రక్షణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలి. 24 గంటలు అన్ని శాఖల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి' అని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్ర సంస్థలకు అవసరమైన అన్నిరకాల సహకారం అందిస్తామని ఏ సమయంలో అయినా తమను సంప్రదించవచ్చని తెలిపారు.

## సాయి కృష్ణ కంప్యూటర్ సెంటర్ ప్రారంభం



అమరాపురం స్వర్ణ సాగరం మే 7 :

మండల కేంద్రంలోని సాయి కృష్ణ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ కేంద్రాన్ని బుధవారం నిర్వాహకులు మంజునాథ్,ఈరన్నలు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించడానికి వేసవి ప్రత్యేక తరగతులను వివిధ కోర్సుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తల్లితండ్రులు లేని అనాధ విద్యార్థులకు మరియు నిరుపేద విద్యార్థులకు రాయితీతో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్ల తెలిపారు. ప్రస్తుతం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆర్ఎంసి డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ బికాం, బిఎ, మరియు దూరవిద్య ద్వారా డిగ్రీ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మహోన్నతుడు అల్లూరి సీతారామరాజు



నెల్లూరు స్వర్ణ సాగరంమే7 :

మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అల్లూరి సీతారామరాజు జాతీయ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి రమాదేవి అన్నారు. సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారంనెల్లూరు మద్రాస్ బస్టాండ్ వద్ద బి జే ఎం ఎం ఆటో యూనియన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వతంత్ర పోరాటంతో పాటు మన్యంలో చైతన్యం కలిగించిన మహోన్నత వ్యక్తిని ఆమె కొనియాడారు. భారతదేశంపై పాకిస్తాన్ టెర్రరిస్ట్ చేసిన దాడికి బదులుగా మన సైన్యం ప్రతికార తీర్చుకుందని టెర్రరిస్ట్ శిబిరాలను నేలమట్టం చేసిందని ఈ దాడిలో కేవలం టెర్రరిస్టు శిబిరాలను మాత్రమే ధ్వంసం చేయడం జరిగిందన్నారు సైన్యానికి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా మన ప్రభుత్వం ముందు జాగ్రత్తగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అందుకు భారత సైన్యాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని నీకి భారతీయులు పూర్తి సహకారం అందిస్తారన్నారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితోనే యువత విద్యార్థులు దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ ఆటో సంఘం అధ్యక్షులు రమణయ్య. చంటి.జనార్ధన్. అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైసీపీ అంగన్వాడి విభాగం ప్రధాన కార్యదర్శిని ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణసాగరం మే 7 :

రాష్ట్ర వైసీపీ అంగన్వాడి విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కనిగిరి మున్సిపల్ కౌన్సిలర్ తమ్మినేని సుజాతను బుధవారం కనిగిరి వైసీపీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి విభాగంలో ప్రజలు సమస్యలను వైసీపీ తరఫున పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులిశాంతి వైసిపి మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి గంగమ్మకు అభిషేకం అన్నదాన కార్యక్రమాలకు భారీ విరాళాలు



వి.కోట స్వర్ణ సాగరం మే 07 :

చిత్తూరు జిల్లావి.కోట మండలం పాముగానిపల్లి గ్రామ పంచాయతీ గుమ్మిరెడ్డిపల్లిలో వెలసి ఇటీవల పునఃప్రారంభమైన పెద్దపులి గంగమాంబ వారి ఆలయానికి పలువురు భక్తులు విరాళాలు అందించి తమ భక్తిని చాటుకుంటున్నారు. బుధవారం కే కొత్తూరుకు చెందిన ఖాదర్ బాషా, వి కోటకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జానకిరామయ్య, మరియు గుమ్మిరెడ్డిపల్లికి చెందిన స్వర్గీయ రామకృష్ణా రెడ్డి కుమారులు పవన్,గణేష్ తండ్రి జ్ఞాపకార్థం అమ్మవారి నిత్యాభిషేక కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగేందుకు తమవంతు విరాళంగా 11,111 బహూకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భాస్కర్ శర్మ, ఆలయ ఛైర్మన్ ఏ ఎస్ పురుషోత్తం చౌదరి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పూతలపట్టులో ఘనంగా కన్య కా పరమేశ్వరి జయంతి ఉత్సవ వేడుకలు

పూతలపట్టు స్వర్ణ సాగరం మే 7



పూతలపట్టు మండలం నందు వెలసిన ఆర్యవైశ్యుల కన్యక పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు పూతలపట్టు పురవీధులలో పుష్ప పల్లకిలో ఘనంగా నిర్వహించారు ఉత్సవ కార్యక్రమం అధ్యక్షులు మల్లికార్జున శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మల్లికార్జున శెట్టి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పూతలపట్టు నందుకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహిస్తున్న మన్నారు ఈ ఉత్సవంలో పురవీధులలో పుష్ప పల్లకిలో అమ్మవారి కి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించబడునున్నారు భక్తులందరికీ ఉచిత వనభోజనం కల్పిస్తున్నామన్నారు అదేవిధంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు తదితరులు భక్తులు పాల్గొన్నారు

# కే వి బి పురం మండలంలో పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి..



## టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ కు తిరుపతి పార్లమెంటు నేత సురేష్ రెడ్డి విన్నపం.

స్వర్ణ సాగరం కె వి బి పురం :

తిరుపతి జిల్లా కెవిబిపురం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మరియు ప్రస్తుతం చేస్తున్న పనులకు సంబంధించి బిల్లులు మంజూరు చెయ్యాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ కు తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి కోరారు. మంగళవారం సత్యవేడు నియోజకవర్గం పర్యటనకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ రావడం జరిగింది. మంగళవారం సత్యవేడు లో సురేష్ రెడ్డి మరియు రంగయ్యగుంట బూత్ కమిటీ అధ్యక్షులు సుకుమార్ లు కలిశారు. పాత పనులకు సంబంధించి బిల్లులు మంజూరు చేయుట గురించి అదే విధంగా ఉమ్మడి ప్రభుత్వ ఏర్పడ్డాక చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి బిల్లులు మంజూరు చేయుట గురించి సురేష్ రెడ్డి పల్ల శ్రీనివాస్ యాదవ్ తో మాట్లాడారు. దీంతో పల్ల శ్రీనివాస్ యాదవ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ వర్గాలు సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం. కేవీబీ పురం మండలం ఎంపీడీవో మాలతి



స్వర్ణ సాగరం కెవిబిపురం :

రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వ ఆదేశాల మేరకు కే వి బి పురం మండలంలోని ముస్లిం మైనారిటీ మరియు క్రిస్టియన్ వర్గాలకు సంబంధించి సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కే వి బి పురం మండలం ఎంపీడీవో వి. బి. మాలతి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూమైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మైనారిటీలకు రూ. లక్ష నుంచి రూ. 8లక్షల వరకు మరియు క్రిస్టియన్ మైనారిటీలకు రూ. లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు రుణాలు అందిస్తామన్నారు. సబ్సిడీ రుణాలకు ఎంపికైన వారికి 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అర్హత కలిగిన వారు వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా 2025 మే నెల 25వ తేదీ లోపల అప్లై చేసుకోవాలని ఎంపీడీవో మాలతి తెలిపారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ముఖ్య లక్ష్యం

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణసాగరం మే 7 :



యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించటమే ముఖ్య ఉద్దేశమని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. పీసిపల్లి మండలం పెద్దయిర్లపాడులో బుధవారం ఎం ఎస్ ఎం ఈ పార్కు ను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి వెనుకబడిన ఈ ప్రాంతంలో పార్క్ ఏర్పాటు చేయటంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉషా అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన





గుడిపాల స్వర్ణస్సాగరం మే 7 :

వ్యవసాయ రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడమే స్కిల్ ఆఫ్ చిత్తూరు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మండల వ్యవసాయ అధికారి మాధవి అన్నారు.మండల పరిధిలోని పేయనపల్లి రైతు సేవా కేంద్రం ఆవరణలో బుధవారం రైతలకు డిజిటల్ ట్రైనింగ్ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు స్మార్ట్ ఫోన్ల ద్వారా సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానం, వ్యవసాయ శాఖ అప్లికేషన్లు, డిజిటల్ పేమెంట్లు, యూట్యూబ్ చానల్స్ నిర్వహణ,వాతావరణ స్థితిగతులు తెలుసుకోవడం, మార్కెట్ ధరల గురించి ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తెలుసుకోవడం తదితర అంశాల పై రైతులకు వివరించారు.రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకొని వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలనారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ శ్రీకాంత్, మానిటరింగ్ ఆఫీసర్ రాఘవేంద్ర యాదవ్,మాస్టర్ ట్రైనర్ నదీమ్ , రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం కుట్టు మిషన్ ల పంపిణి అవినీతి స్కామ్



కనిగిరి స్వర్ణ సాగరం మే 07 :

కూటమి ప్రభుత్వం కుట్టు మిషన్ ల పంపిణీలో అవినీతి స్కామ్ జరిగిందని రాష్ట్ర అంగన్వాడీ విభాగం సెక్రటరీ తమ్మినేని సుజాత,కనిగిరి నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి అన్నారు.బుధవారం కనిగిరి వైసీపీ కార్యాలయంలో ప్రెస్ మీటింగ్ లో ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ కుట్టు మిషన్ ల తొలి విడత పంపిణీలో రూ 157 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా తమ అనుకూలమైన వారికి టెండర్లు కట్టబెట్టి అవినీతికి పాల్పడ్డారని తెలిపారు.ఈ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన రోజు నుండి దాచుకో..తినుకో..పంచుకో.. అనే చందగా పరిపాలన సాగిస్తోందని అన్నారు. మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా కుట్టు మిషన్ పంపిణీ అనే పథకం ద్వారా అవినీతి తెర తీశారు.మహిళలకు శిక్షణ అనే పేరుతో కుంభకోణం చేసి మొత్తం కు కలిపి రూ.254 కోట్ల దిగమింగేందుకు సిద్ద పడ్డారని విమర్శించారు.ఒక్కో కుట్టు మిషన్ రూ.7,300 అవుతుంది కానీ ఈ కూటమి సర్కార్ రూ 23 వేల చొప్పున కొనుగోలు అంచనా వేసి ఒక్కో మిషన్ పై రూ 15,700 అవినీతి పాల్పడుతున్నారు. నిబంధనలు తొగ్గలో తొక్కి అడ్వాన్స్ కింద ఏకంగా రూ 25 కోట్లు ఇచ్చేందుకు సిద్ద పడడం దారుణం అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అంగన్వాడీ వింగ్ నాగమణి షకీలా,సుస్మిత,భారతి, నాగూర్ బి.తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి స్వర్ణ సాగరం మే 7 :

కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయుటయే ముఖ్యం ధ్యేయమని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయములో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గ పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కు వినతి పత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి అభివృద్ధి కార్యక్రమాలు చేయుటకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

# కాశిరెడ్డి కాలనీలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్




కనిగిరి స్వర్ణ సాగరం మే 7 :

కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి కాలనీలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఈనెల 11న మెగా మెడికల్ క్యాంపు నిర్వహించనున్నారు.ఒంగోలు చైతన్య కార్డియాక్ సెంటర్ స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెడికల్ క్యాంప్ జరగనుంది.కనిగిరి ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరింది.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అమరా పురం మండలం స్వర్ణ సాగరం మే 7



హనుమంతరాయప్ప, 45 సంవత్సరాలు, తండ్రి పేరు లేట్ హనుమంతప్ప, సోమగట్ట గ్రామము, రొల్ల మండలము ప్రస్తుతము అమరాపురం మండలము కేం కర గ్రామములో పెళ్లి చేసుకుని భార్య పిల్లలతో పాటు అక్కడే ఉంటూ గత రెండు సంవత్సరాల నుండి టీబీ వ్యాధితో బాధపడుతూ ఉండేవాడని దీనికి తోడుగా మద్యం తాగేదానికి బానిసై దీనివల్ల అనారోగ్యం పాలయ్యి జీవితం మీద విరక్తి చెంది చనిపోవాలని ఉద్దేశంతో నిన్నటి దినము రాత్రి అనగా 6.5.25 రాత్రి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి ముందర వేసిన వారపాకు కట్టెకు తన పంచతో ఉరివేసుకొని చనిపోయినాడు అని ఈ దినము అనగా 07.5.25. వ తేదీ 7 గంటల సమయంలో ఫిర్యాదు తల్లి చూసితన బెంగళూరులో ఉన్న తన కుమార్తెకు చెప్పగా వచ్చి పోతి భార్య అయినా జ్యోతి వయస్సు 29 సంవత్సరాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసే దర్యాప్తు చేయడం. ముగ్గురు పిల్లలు సంతానము. %x.శీ%.ఎం. రామాంజనేయులు, ఏఎస్ఐ. అమరాపురం పోలీస్ స్టేషన్.

# శ్రీరామ్ వారి వివాహ వేడుకలో పాల్గొన్న ..మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



కనిగిరి స్వర్ణ సాగరం మే 07 :

సిఎస్ పురం గ్రామానికి చెందిన శ్రీరామ్ శ్రీనివాసులు అన్న గారి కుమారుడు నవీన్, నాగజ్యోతి ల వివాహ వేడుక బుధవారం పామూరు లోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుక లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు వ్యవసాయం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి.




గుడిపాల స్వర్ణసాగరం మే 7 :

గుడిపాల మండలం ఏ ఎల్ పురం సచివాలయం నందు ఇందులో భాగంగా శిక్షకులు అయిన విలేజ్ ఆర్టికల్ అసిస్టెంట్ లోకేష్ రైతులను సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన పెంపొందించుకోవాలని, స్మార్ట్ ఫోన్ ప్రాథమికలు,దాని ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు.ఫోన్ పే గూగుల్ పే , వ్యవసాయ సమాచారం కోసం అగ్రి సెంట్రల్,ప్లాంటిక్స్ ,ఎన్పీఎస్ఎస్ వంటి వ్యవసాయ ఆప్స్ యొక్క వినియోగం, యూట్యూబ్ ద్వారా వ్యవసాయం చేయు విధానాలపై అవగాహన కల్పించారు అలాగే వ్యవసాయ పథకాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి రైతులకు తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో 40 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు అందులో ఉన్న వారు పది మంది రైతులకు ఇచ్చినట్లయితే వారికి టాప్ త్రీ లోని ముగ్గురికి శిక్షక రైతులకు బహుమతులను అందించడం జరుగుతుందన్నారు .మొదటి బహుమతిగా రూ. 20 వేలు, రెండో బహుమతిగా రూ.12 వేలు, మూడో బహుమతిగా రూ.8 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను కలెక్టర్ చేతుల మీదుగా అందించి సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో విలేజ్ ఆర్టికల్ అసిస్టెంట్ లోకేష్, మానిటరింగ్ ఆఫీసర్ రాఘవేంద్ర యాదవ్,ట్రైనర్ నదీమ్,మండల వ్యవసాయ శాఖ అధికారి మాధవి గారు రైతులు తదితరులు పాల్గొన్నారు

స్వర్ణసాగరం




# మాల్దీవుల్లో ఎంజాయ్ చేస్తూ అందాలతో అదరగొడుతున్న నికిత శర్మ





# డేటింగ్‌లో భాగ్య శ్రీ బోర్సే, రామ్

మాస్ మహరాజా రవితేజ హీరోయిన్ భాగ్య శ్రీ భోర్సే గురించి తెలుగు ప్రేక్షకులకి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది ఈ చిన్నది. మరాఠి బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే కి తొలి సినిమా భారీ డిజాస్టర్ అయినా అమ్మడు మాత్రం ఓవర్‌నైట్ స్టార్ అయింది. దాంతో ఒక్కసారిగా అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రస్తుతం విజయ్ దేవరకొండ నటిస్తున్నకింగ్ డమ్ , దుల్కర్ సల్మాన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న కాంత వంటి చిత్రాల్లోనూ నటిస్తున్నారు. దీంతో పాటు మరో రెండు చిత్రాలు ఆమె చేతిలో ఉన్నాయి.ఒకవైపు తన గ్లామర్ తో , మరోవైపు డేటింగ్ రూమర్స్ తో భాగ్యశ్రీ ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూ ఉంటుంది. గత కొద్ది రోజులుగా భాగ్య శ్రీ బోర్సే, రామ్ డేటింగ్‌లో ఉన్నారంటూ అనేక ప్రచారాలు జరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. వీరిద్దరూ రాపో 22 సినిమాలో నటిస్తున్నారు. షూటింగ్ సమయంలో వీరి మధ్య ప్రేమ చిగురించిందని అనేక ప్రచారాలు జరుగుతున్నా దానిపై క్లారిటీ లేదు. తాజాగా రామ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా రాపో 22 సినిమాలో భాగ్య శ్రీ ఫోటోని షేర్ చేస్తూ.. హ్యాపీ బర్త్ డే BB! ఈ ఏడాది నీకు ప్రేమ, విజయాలు, సంతోషం దక్కుతాయని ఆశిస్తున్నా. అందుకు నువ్వు అర్హురాలివి. Love n Luck RAPO' అని రామ్ పోస్ట్ చేశారు .



# మరాఠా ధీశాలి రాణి 'అహల్యా బాయి' జీవితంపై సినిమా



రాణి అహల్యా బాయి హెూల్కర్ జీవితంపై సినిమా నిర్మించబోతున్నట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అధికారికంగా ప్రకటించారు. చాలాకాలంగా ఆమె జీవితాన్ని నేటి తరం యువతకు పరిచయం చేయాలని తాము అనుకుంటున్నట్లు ఆయన అన్నారు. మరాఠ ధీశాలి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు. రాణి అహల్యా బాయి 300వ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపట్టామని సీఎం అన్నారు. గతంలోనే అహ్మద్‌నగర్ జిల్లా పేరును అహల్యానగర్ గా మార్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అహల్యా బాయి మరాఠాలు పాలించిన మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశానికి చెందిన రాణి అని సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. గతంలో ఆమె గురించి ఆయన ఇలా చెప్పారు. 'ప్రస్తుత అహ్మద్‌నగర్ జిల్లాలోని చౌంధీ అనే గ్రామంలో ఆమె జన్మించారు. మహిళా అభ్యుదయవాదిగా దేశం కోసం ఆమె ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నో దేవాలయాలతో పాటు ధర్మశాలలను ఆమె నిర్మించారు. ఆమె కారణం వల్లే నేడు కాశీలో మహాశివుడి గుడి ఉంంది.' అని ఒక వేదికపై దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. అందుకే ఆమె జీవితాన్ని సినిమాగా దేశ ప్రజలకు చూపించాలని అనుకున్నట్లు ఆయన అన్నారు. దేశంలోని అన్ని భాషల్లో అహల్యా బాయి జీవిత చరిత్ర విడుదల అవుతుందన్నారు. రీసెంట్‌గా ఛావా సినిమాతో మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ గురించి దేశం మొత్తం తెలుసుకుంది. ఇప్పుడు అదే ప్రాంతం నుంచి రాణి అహల్యా బాయి గురించి సినిమా ప్రకటన రావడంతో దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియుల్లో ఆసక్తి కలుగుతుంది. త్వరలో ప్రారంభం కానున్న ఈ మూవీ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సినిమా నిర్మించేందుకు ఏకంగా మహారాష్ట్ర ప్రభుత్వమే ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

# దేశం పిలిచినప్పుడు.. భారతసైన్యం వస్తుంది

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చర్యకు సంబంధించి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. పాకిస్థాన్ దాదాపు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయగా.. ఇందులో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. అయితే భారత సైన్యం చేసిన ఆపరేషన్‌పై ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత సైన్యానికి మద్దతుగా పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా మలయాళ నటుడు మమ్ముట్టి కూడా ఈ ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించాడు. నిజమైన హీరోలకు వందనం! దేశం పిలిచినప్పుడు భారతసైన్యం వస్తుందని ఆపరేషన్ సింధూర్ మరోసారి రుజువు చేసింది. ప్రాణాలను కాపాడినందుకు, ఆశను నిలిపినందుకు మీకు ధన్యవాదాలు. మీరు దేశాన్ని గర్వపడేలా చేశారు. జై హింద్! అంటూ మమ్ముట్టి రాసుకోచ్చాడు.



# ఆ మార్పు కి నేను సిద్ధంగా ఉన్నాను: హీరో శ్రీవిష్ణు

'నేను ఇండస్ట్రీకి వచ్చి పదహారేళ్ల అవుతుంది. ఈ పదహారేళ్లలో ఎక్కడ కూడా బోర్ కొట్టించని సినిమాలే చేశానని భావిస్తున్నాను. రానున్న రొజులలో చాలా మార్పులు రాబోతున్నాయి. పెద్ద రెవల్యూషన్ రాబోతుంది. నెక్స్ట్ జనరేషన్ కిడ్స్ రాబోతున్నారు. ఆ మార్పు కి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రతి క్యారెక్టర్ లో ది బెస్ట్ ఇచ్చుకుంటూ వెళ్తున్నాను' అన్నారు హీరో శ్రీవిష్ణు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం చసింగిల్ కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి కార్తిక్ రాజు దర్శకత్వం వహించారు. మే9న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో శ్రీవిష్ణు మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. డైరెక్టర్ కార్తీక్ రాజు ఈ సినిమా కథ చెప్పినప్పుడు చాలా మంచి ఎంటర్టైనర్ అవుతుందని నమ్మకం కలిగింది. ఫైనల్ గా సినిమా చూసుకున్న తర్వాత చాలా పెద్ద ఎంటర్టైనర్ అవుతుందని అనిపించింది.ఇప్పటివరకు విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ కూడా చాలా పాజిటివ్ గా ఉన్నాయి. ఇదంతా టీమ్ ఎఫర్ట్ అని భావిస్తున్నాను. ఈ సినిమా క్లైమాక్స్ కొత్తగా ఉంటుంది. నా క్యారెక్టర్, వెన్నెల కిషోర్ గారి క్యారెక్టర్. ఇద్దరు హీరోయిన్స్ క్యారెక్టర్స్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ నాలుగు క్యారెక్టర్లు కూడా ఆడియన్స్ కి చాలా నచ్చుతాయి. క్లైమాక్స్ చాలా యూనిక్ గా ఉంటుంది. అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. సినిమాని కంప్లీట్ గా హైదరాబాద్ లో తీసాం. హైదరాబాద్‌ని చాలా కొత్తగా చూపించాం. ఈ మధ్యకాలంలో హైదరాబాద్ ని ఇంత కొత్తగా ఎవరు చూపించలేదు. చాలా బెస్ట్ మూమెంట్స్ ని క్యాప్చర్ చేశాం. నేను ప్రతి క్యారెక్టర్ నీ ఎంజాయ్ చేస్తాను. డైరెక్టర్ తోనే ఎక్కువ ట్రావెల్ చేస్తాను. ఆ ట్రావెల్ లోనే 50% వచ్చేస్తుంది. తర్వాత లొకేషన్ లో ఇంకొంత క్యారెక్టర్ మీద కమాండ్ పెరుగుతుంది. ఈ సినిమాలో నా బాడీ లాంగ్వేజ్ కొత్తగా ఉంటుంది. ఇందులో లవ్‌స్టోరీ ఉంటుంది. దానికి తగ్గట్లుగానే నా బాడీ లాంగ్వేజ్ ఉంటుంది. గత చిత్రాలతో పోల్చుకుంటే ఈ సినిమాలో ఒక డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ ఆడియన్స్ చూస్తారు. సినిమా ఒక హైపర్ ఎనర్జీతో వచ్చింది. దానికి తగ్గట్టు విశాల్ చంద్రశేఖర్ ఎనర్జిటిక్ సాంగ్స్ ఇచ్చారు. ఆర్‌ఆర్ చాలా బాగా చేశారు. చాలా కొత్తగా ఉంటుంది.